ప్రజాశక్తి

బుధవారం 26 జూన్ 2024 8 పేజీలు





గుంటూరు పల్నాడు

హోదా మారినా అవే సమస్యలు

- కలెక్టర్ నాగలక్ష్మి నేడు బాధ్యతల స్వీకరణ
- ఏడేళ్ల తరువాత మళ్లీ గుంటూరుకు రాక

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

జిల్లా నూతన కలెక్టరుగా ఎస్.నాగలక్ష్మీ బుధవారం ఉదయం 10.30 గంటలకు గుంటూరు కలెక్టరేట్‌లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టనున్నారు. 2015 డిసెంబరు 7వ తేదీ నుంచి 2017 మే 12 వరకు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్‌గా పనిచేసిన నాగలక్ష్మీ ఇక్కడి నుంచి బదిలీ అయ్యారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో పలుశాఖల్లో వివిధ హోదాల్లో పనిచేశారు. 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి వరకు అనంతపురం జిల్లా కలెక్టరుగా పనిచేశారు. ఆ తరువాత విజయనగరం కలెక్టరుగా బదిలీ అయ్యారు. విజయనగరం నుంచి బదిలీపై గుంటూరు కలెక్టరుగా వస్తున్నారు.



నాగలక్ష్మీ ఏడేళ్ల క్రితం గుంటూరు కమిషనర్‌గా పనిచేసిన సమయంలో నెలకొన్న సమస్యలే తిరిగి ఇప్పుడు ఆమెకు స్వాగతం పలుకుతున్నాయి. ప్రధానంగా గుంటూరుకు తాగునీటిని, ప్రత్తిపాడు, పర్చూరు నియోజకవర్గాల్లో తాగునీరు, సాగునీరు అందించే గుంటూరు ఛానల్ విస్తరణ, పొడిగింపు పనులు ఇప్పటీకి ప్రారంభం కాలేదు. దశాబ్ధాల తరబడి ఈ సమస్య ప్రజలను వెంటాడుతోంది. ప్రత్తిపాడు, పర్చూరు నియోజకవర్గాల్లో 50 గ్రామాలకు తాగునీరు, సాగునీరు అందించే ఈ పథకం ఇప్పటి వరకు పాలకుల నిర్లక్ష్యం, అధికారులు అశ్రద్ధతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. గుంటూరు ఛానల్‌కు సంబంధించి రూ.320 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. గుంటూరులో రూ.460 కోట్లతో చేపట్టిన సమగ్ర రక్షిత నీటిపథకం నాగలక్ష్మీ కమిషనర్‌గా ఉన్న సమయంలోనే పనులు జరిగాయి. ఈ పథకం పూర్తయినా ఇప్పటికీ నగరంలో చాలా ప్రాంతాల్లో నీటి ఎద్దడి కొనసాగుతోంది. గుంటూరు నగరపాలక సంస్థలో విలీనం అయిన గ్రామాలకు తాగునీటి సరఫరానే సరిగా జరగడం లేదు. ఈ సమస్య ఏడేళ్లుగా కొనసాగుతోంది.

గుంటూరులో రూ.930 కోట్లతో చేపట్టిన యూజిడిపనులు ఇంతవరకు పూర్తికాలేదు. నాగలక్ష్మీ కమిషనర్‌గా ఉండగా ఈపనులు అత్యంత వేగంగా జరిగినా ఆ తరువాత పనులు మందగించాయి. మూడేళ్లలో పూర్తి కావాల్సిన పనులు 2019 మార్చి నాటికి 50 శాతం మాత్రమే పూర్తయ్యాయి. టిడిపి హయాంలో రూ.550 కోట్ల మేరకు పనులు జరిగినట్టు అంచనా వేశారు. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పనులనుపూర్తిగా నిలిపివేశారు. గత ఐదేళ్లుగా ఈ పనులు జరగకపోవడంతో ఈ పథకం అత్యంత నిరుపయోగంగా మారింది. దీనిని పూర్తి చేసేందుకు తక్షణం రాష్ట్ర ప్రభుత్వం రూ.300 కోట్లు, కార్పొరేషన్ రూ.90 కోట్లు కేటాయించాల్సి ఉంది. ఈ పథకాలకు ఈ నిధులు తెప్పించడం కలెక్టరుకు పెద్దసవాల్‌గా నిలవనుంది.

మరోవైపు గుంటూరుతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయి. గత ఐదేళ్ల గా రహదారులు, భవనాల శాఖకు నిధులు ఇవ్వకపోవడంతో చాలా వరకు ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. 2016 సెప్టెంబరులో పుష్కరాల సందర్భంగా అప్పటి కమిషనర్‌గా నాగలక్ష్మీ గుంటూరు నుంచి జిల్లాలోని ప్రధాన మార్గాలకు వెళ్లే 12 రహదారుల విస్తరణ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆమె హయాంలో దాదాపు ఆరు రోడ్లు పూర్తయ్యాయి. ప్రధానంగా గుంటూరు-పలకలూరురోడ్డు విస్తరణ, నిర్మాణం పనులు పూర్తి కాలేదు. మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డు మూడోదశ నిర్మాణ పనులు ఎనిమిదేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయి. గుంటూరులో పలు రైల్వే బ్రిడ్జిల నిర్మాణం, ఆర్‌యూబిల ప్రతిపాదనలు, గుంటూరు పివికె కూరగాయల మార్కెట్ నిర్మాణం కాగితాలకే పరిమితమయ్యాయి. ఈ ప్రతిపాదలన్నీ నాగలక్ష్మీ కమిషనర్‌గా ఉన్నప్పటి నుంచి కొనసాగుతున్నాయని అధికారులు చెబుతున్నారు.

మంగళగిరి, తాడేపల్లి కార్పొరేషన్ ఎన్నికలు జరగలేదు. జిల్లాలో రేషన్ సరఫరా అస్తవ్యస్తంగా ఉంది. రేషన్ బియ్యం యథేశ్చగా రైస్‌మిల్లులకు తరలిపోతున్నాయి. వీటిని రీ సైక్లింగ్ చేసి మిల్లర్లు విక్రయిస్తున్నారు. జిల్లాలో రాజధాని అమరావతి పనులు తిరిగి ప్రారంభం కావడం, సచివాలయం, అసెంబ్లీ వెలగపూడి నుంచి తిరిగి కార్యకలాపాలు ప్రారంభించడంతో రాజధాని జిల్లా కలెక్టరుగా నాగలక్ష్మీకి పని వత్తిడి, పాలన పరంగా అనేక సవాళ్లు పొంచి ఉన్నాయి. రాజధాని జిల్లా కేంద్రంగా గుంటూరు ఏ మాత్రమూ అభివృద్ధి జరగలేదని విమర్శలూ ఉన్నాయి.



విలేకర్లతో మాట్లాడుతున్న బైరగాని శ్రీనివాసరావు, తదితరులు

సాగుదారుల హక్కు చట్టంతో కౌల్దార్లకు అన్యాయం

- జిల్లాలో లక్షమంది కౌల్దార్లుంటే 25 వేల కార్డులే మంజూరు
- వాటిల్లోనూ అక్రమార్కులకు దక్కినవే అధికం
- ఆంధ్రప్రదేశ్ భూ అధీకృత రైతుల చట్టం-2011ను పునరుద్ధరించాలి
- కౌలురైతులందరికీ గుర్తింపు కార్డులు, రుణాలు, రాయితీలు ఇవ్వాలి
- ఆంధ్రప్రదేశ్ కౌలురైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-గుంటూరు

కౌలురైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా గత ప్రభుత్వం తెచ్చిన ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారుల హక్కు చట్టాన్ని (సిసిఆర్సీ) రద్దు చేసి, 2011లో వచ్చిన ఆంధ్రప్రదేశ్ భూ అధీకృత రైతుల చట్టాన్ని పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు కోరారు. మంగళవారం స్థానిక బ్రాడీపేటలోని సంఘ కార్యాయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. భూ యజమాని అంగీకారం, సంతకంతో సంబంధం లేకుండా గ్రామ సభల ద్వారా కౌలు రైతుల్ని గుర్తించి, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. గుర్తింపు కార్డులు పొందటానికి భూ యజమాని అంగీకారం తప్పనిసరి చేయడం వల్ల కౌల్దార్లు చాలా నామమాత్రంగానే గుర్తింపు కార్డులు పొందగలుగుతున్నారని చెప్పారు. జిల్లాలో దాదాపు లక్ష మంది కౌలు రైతులు ఉండగా కేవలం 25 వేల మందికే కార్డులు వచ్చాయని, వాటిలో కూడా భూయజమానులు, భూస్వాములు తమ సొంత వారికి ఇప్పించుకున్న బోగస్ కార్డులే అధికమని విమర్శించారు. కౌలు

2లో



అభ్యర్థులు



ఖో..ఖో..



రన్నింగ్

పీసెట్ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆంధ్రప్రదేశ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పీ సెట్) పరీక్షలు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మైదానంలో మంగళవారం ప్రారంభమయ్యాయి. పరీక్షలను ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ వ్యాయామ విద్యా విభాగం పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ఈ పరీక్షలను ఈనెల 25 తేదీ నుండి 27వ తేదీ వరకు, 27వ తేదీన మహిళా అభ్యర్థులకు దేహధారుఢ్య పరీక్షలను నిర్వహిస్తారు. 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్, హై జంప్, షాట్‌పుట్, 800 మీటర్ల పరుగుతో పాటు అభ్యర్థులు ఎంపిక చేసుకున్న ఏదైనా ఒక క్రీడలో పరీక్ష ఉంటుంది. వీటితోపాటు అభ్యర్థులు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో సాధించిన ధ్రువపత్రాలకూ ప్రోత్సాహక మార్కులు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. మంగళవారం 580 మంది అభ్యర్థులకు గాను 379 మంది హాజరైనట్లు తెలిపారు. పరీక్ష నిర్వహణ కోసం రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలు, అనుబంధ కళాశాల వ్యాయామ అధ్యాపకులు, సెట్ కమిటీ సభ్యులను పర్యవేక్షకులుగా నియమించారు.



కబడ్డీ

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూరవిద్య కేంద్రం డిగ్రీ, పీజీ పరీక్ష ఫలితాలు విడుదల

8 లో

రైతులకు బ్యాంకర్లు విరివిగా రుణాలివ్వాలి

పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీ కేష్ బి లత్కర్

8 లో



రోడ్డు ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లు దుర్మరణం

సాయం చేద్దామని ఆగి మృత్యువుకు బలి

మృతుడు దుర్గారావు రాజుపాలెం మండలం కొండమోడు వాసి

ప్రజాశక్తి - ఉంగుటూరు

వాహనం టైరు మార్చే క్రమంలో ఓ డ్రైవర్‌కు మరో డ్రైవర్ సాయం చేసుకుంటున్న సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదం వారిద్దరినీ బలితీసుకుంది. ఈ సంఘటన శనివారం తెల్లవారుజామున కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరులో చోటుచేసుకుంది. తెల్లవారుజామున మూడు గంటలకు ఆత్కూరు జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లు మృత్యువాతపడ్డారు. సేకరించిన సమాచారం ప్రకారం... విజయవాడ వైపు నుండి ఏలూరు వైపు టమాటా లోడుతో వెళుతున్న బొలెరో వాహనం టైర్ పంచరు పంక్చర్ అయ్యింది. దీంతో ఆ వాహనం డ్రైవర్ టైర్ మార్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టాడు. అటుగా అదే రూట్లో వెళుతున్న మరో బొలెరో వాహనం డ్రైవరు టైరు మార్చేందుకు సాయం చేద్దామని తన వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపాడు. ఇద్దరూ కలిసి బొలెరో వాహనం టైర్ మార్చే పనిలో ఉండగా, అదో రూట్లో సిమెంట్ లోడుతో వేగంగా వచ్చిన లారీ వారిద్దరీ ఢీకొట్టింది. దీంతో బొలెరో వాహనాల డ్రైవర్లిద్దరూ మరణించారు. ఒకరు అక్కడికక్కడే మరణించగా, మరొకరు చికిత్స పొందుతూ మరణించాడు. టమాటాల లోడుతో ఉన్న బొలెరో వాహనం డ్రైవర్ పల్లపు దుర్గారావు (45) శరీరం ఛిద్రమై అక్కడికక్కడే మృతిచెందాడు. అతడు పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం కొండమోడు గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. అలాగే సాయం చేసేందుకు వచ్చిన మరో బొలెరో వాహనం డ్రైవరు పోగుశెట్టి చైతన్య (21) విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. ఆయన ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం కన్నాపురం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మూడు వాహనాలు విజయవాడ వైపు నుండి ఏలూరు వైపు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆత్కూరు ఎస్ఐ పైడి బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్‌లను రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

కాంట్రాక్టు విధానంలో ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేయాలని ఆంధ్రప్రదేశ్ నర్సెస్ స్ట్రగుల్ కమిటీ నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం ప్రజాదర్బార్‌లో మంత్రి నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కమిటీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ స్వచ్ఛంద ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 11,500 మంది స్టాఫ్‌నర్స్‌లు ఉన్నారని, వారిని రెగ్యులర్ చేసి, వారి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. అనేక సంవత్సరాలుగా ప్రభుత్వాల చేతిలో మోసపోతున్న వ్యవస్థ నర్సింగ్ వ్యవస్థ అని, కరోనా సమయాల్లో రోగుల ప్రాణాలు కాపాడ్డానికి అనేక మంది కాంట్రాక్ట్ స్టాఫ్‌నర్స్‌లు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. వినతిపత్రం ఇచ్చినవారిలో జిజిహెచ్ మేల్ స్టాఫ్‌నర్స్ సురేష్ తదితరులున్నారు.



మంత్రి లోకేష్‌ను కలిసి స్ట్రగుల్ కమిటీ నాయకులు

ఆరుబయటే పుస్తక పఠనం

- **స్థలం ఉన్నా నిర్మితమవ్వని గ్రంథాలయం**
- **వసతుల లేమీతో పాఠకులకు అసౌకర్యం**



రీడింగ్ రూమ్ బయట పత్రిక చదువుతున్న పాఠకుడు

ప్రజాశక్తి - పొన్నూరు

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని.. పరిజ్ఞానాన్ని పెంచే గనులని సభల్లో వేదికలెక్కి చెప్పడమే కానీ గ్రంథాలయాలలో పాఠకులకు మెరుగైన సౌకర్యాలు కల్పన మాత్రం అధ్వానంగా ఉంటోంది. గతంలో పొన్నూరు శాఖా గ్రంథాలయం పట్టణం నడిబొడ్డులోని మున్సిపల్ పార్కులో ఏర్పాటు చేశారు. అక్కడ ఎంతోమంది పాఠకులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పుస్తక పఠనం చేసేవారు. అయితే అప్పటి పాలకులు అక్కడి నుంచి తొలగించారు. ఈ గాంధీ పార్కు స్థలంను మున్సిపాలిటీకి ఆదాయ వనరుగా మార్చుకున్నారు. ఈ స్థలంలో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేసి వాణిజ్య సంస్థలకు అద్దెకిచ్చారు. అయితే గ్రంథాలయం పునర్నిర్మాణం చేపట్టలేదు.

1988 ఫిబ్రవరి10న పొన్నూరులో జిల్లా శాఖ గ్రంథాలయాన్ని మున్సిపల్ ఏర్పాటు చేశారు. ఈ గ్రంథాలయంలో రకాలైన విజ్ఞానాన్ని, వికాసాన్ని పెంచే 8177 పుస్తకాలున్నాయి. పుస్తకాలు, ఫర్నిచర్ పాడవకుండా పాత పొన్నూరులోని మున్సిపల్ రీడింగ్ రూమ్‌లో భద్రపరిచి గ్రంథాలయాన్ని నిర్వహిస్తున్నారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా కూచిపూడి సాంబశివరావు ఉన్నప్పుడు పాత పొన్నూరులో 12 ఏళ్ల క్రితం అప్పటి మున్సిపల్ కమిషనర్ మేడికొండ జస్వంత్‌రావు గ్రంథాలయ నిర్మాణానికి నాలుగు సెంట్ల మున్సిపల్ స్థలాన్ని కేటాయించారు. కానీ ఈ స్థలంలో గ్రంథాలయం నిర్మాణం చేయకపోవడంతో నిరుపయోగంగా పడి ఉంది. మున్సిపల్ రీడింగ్ రూములో తాత్కాలికంగా గ్రంథాలయాన్ని నిర్వహిస్తుండడంతో ఎండకు, వానకు పాఠకులు ఇబ్బందులు పడుతున్నారు. విలువైన గ్రంథాలు, పుస్తకాలు, వార్తాపత్రికలు చదువు కోవటానికి సౌకర్యం లేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి గ్రంథాలయం శాశ్వత భవన నిర్మాణం చేపట్టాలని పుస్తక ప్రియులు, పాఠకులు కోరుతున్నారు.



పాత పొన్నూరులో శాఖ గ్రంథాలయానికి కేటాయించిన స్థలం



బహుళజాతి సంస్థల్లో వివిఐటి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి - తెనాలి

ప్రముఖ ఐటి దిగ్గజాలు టి.సి.ఎస్. కాగ్నిజెంట్, టెక్ మహీంద్ర వంటి బహుళజాతి సంస్థల్లో వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వివిఐటి) కళాశాల నంబూరుకు చెందిన 105 మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందారని కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మంగళవారం తెలిపారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సంస్థ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ఉత్తమ ప్రతిభను కనపరచడం ద్వారా 46 మంది విద్యార్థులు రూ.4.5 నుండి రూ.7 లక్షల వార్షిక వేతనంతో నియామకాలు పొందారని తెలిపారు. టెక్ మహీంద్ర సంస్థలో 26 మంది విద్యార్థులు రూ.4 లక్షల వార్షిక వేతనంతో, కాగ్నిజెంట్ డేటా స్పెషలైజేషన్ అండ్ సైబర్ సెక్యూరిటీ (స్కిల్ హైరింగ్)లో 25 మంది విద్యార్థులు రూ.5 లక్షల వార్షిక వేతనంతో, హ్యుందాయ్ సంస్థలో ఇద్దరు మెకానికల్ విద్యార్థులు, శ్రీ చక్ర పాలిప్లాస్ట్‌లో ఆరుగురు విద్యార్థులు నియామకాలు పొందారని వివరించారు. కళాశాలకు చెందిన మరో 200 మంది విద్యార్థులు వివిధ బహుళజాతి సంస్థల ప్రాంగణ ఎంపిక ప్రక్రియ పూర్తిచేసుకుని నియామక పత్రాలు అందుకోవాల్సి ఉందన్నారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ సరైన ప్రణాళికతో కృషిచేస్తే విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిచవచ్చని ఈ సందర్భంగా వాసిరెడ్డి విద్యాసాగర్ చెప్పారు. గ్రామీణ నేపథ్యం గల విద్యార్థులు పెద్ద సంఖ్యలో నియామకాలు పొందటం ఆనందంగా ఉందని, ప్రతి విద్యార్థినీ పరిగణలోనికి తీసుకొని నియామకాలు పొందేలా ప్రత్యేక శిక్షణను అందిస్తున్నామని తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ఛైర్మన్‌తోపాటు ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, వైస్ ఛైర్మన్ వాసిరెడ్డి మహదేవ్, డీన్ ఆఫ్ ప్లేస్‌మెంట్ డాక్టర్ ఎమ్.వి.రఘురావ్, ఉపాధి, శిక్షణాధికారి డాక్టర్ మాధవయ్య, అధ్యాపకులు అభినందించారు.

సాగుదారుల హక్కు చట్టంతో కౌల్దార్లకు అన్యాయం

(మొదటి పేజీ తరువాయి)

కార్డు లేకపోవటం వల్ల కౌలు రైతులు బ్యాంకులు అందించే పంట రుణాలకు, ప్రభుత్వం అందించే విత్తనాలు, ఎరువులు వంటి సబ్సిడీలకు దూరం అయ్యారని అన్నారు. గత ఐదేళ్లలో కౌలు రైతులకు పంటరుణాలు ఇవ్వడం తగ్గిపోయిందని, కౌలు రైతుల గ్రూపులు కూడా ఛిన్నాభిన్నమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు యజమానికి అధిక కౌలు చెల్లిస్తూ మరోవైపు మద్దతు ధరలు లేకపోవడం, అతివృష్టి, అనావృష్టి వల్ల నష్టపోవటం, అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టడం, ప్రభుత్వ సహకారం లోపించడం తదితర అనేక కారణాలతో కౌలు రైతులు పూర్తిగా చితికిపోయారని, చివరకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని భూ యజమానితో సంబంధం లేకుండా నేరుగా గ్రామసభల ద్వారానే కౌలు రైతులను గుర్తించాలని, ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఇది జరగాలంటే 2011 భూ అధీకృత రైతుల చట్టాన్ని పునరుద్ధరించాలని కోరారు. కౌలు రైతులకు వెంటనే రైతు భరోసా కేంద్రాల ద్వారా సబ్సిడీతో విత్తనాలు, ఎరువులు అందజేయాలన్నారు. ప్రభుత్వం కౌలు రైతుల గుర్తింపు కార్డుల కోసం విధాన ప్రకటన చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఇ.అప్పారావు, కౌలు రైతుల సంఘం జిల్లా నాయకులు బి.రామకృష్ణ, బి.అమ్మిరెడ్డి, ఎం.చిట్టిబాబు, ఎర్రమాసు నాగేశ్వరరావు, షేక్ ఇమామ్‌షరీఫ్, వి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బీసీజీ వ్యాక్సిన్‌తో సైడ్‌ఎఫెక్ట్స్ ఉండవు

- **అపోహలను తొలగించుకుని అందరూ వ్యాక్సిన్ వేయించుకోవాలి**
- **ఇందిరా నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అలేఖ్య**

ప్రజాశక్తి -పొన్నూరు

రాష్ట్ర ప్రభుత్వం క్షయ వ్యాధి రహిత సమాజం కోసం మూడు నెలలు పాటు అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్‌ను చేపట్టిందని ఇందిరానగర్ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎర్రంశెట్టి అలేఖ్య తెలిపారు. వ్యాక్సిన్ వల్ల సైడ్ ఎఫెక్టులు ఏమీ ఉండవని, ఏమైనా అపోహలుంటే వీటిని వీడి అవసరమైన వారంతా వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. ఈ మేరకు ఆస్పత్రిలో మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. 18-59 ఏళ్లవారు, షుగర్ వ్యాధిగ్రస్తులు, క్షయ వ్యాధి సోకి ఐదేళ్లు దాటిన వారు, అదే కుటుంబంలో క్షయ వ్యాధి సోకి మూడేళ్లు పైబడిన వారు అడల్ట్ బిసిజి వ్యాక్సిన్ చేయించుకోవచ్చని చెప్పారు. ధూమపానం చేసేవారు, పాన్ పరాగులు, గుట్కాలు, మద్యం సేవించేవారు కూడా ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. క్షయ వ్యాధిగ్రస్తుల వారి గాలి పీల్చిన, వుమ్మి తుంపర్రులు పడిన క్షయ వ్యాధి ఇతరులకు సోకుతుందని, అలాంటివారు చేయించుకోవడం ద్వారా ఆటో యాంటీ బాడీస్ (వ్యాధి నిరోధక శక్తి) పెరుగుతుందని తెలిపారు. 60 సంవత్సరాలు పైబడిన వారు కూడా అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ చేయించుకోవచ్చని తెలిపారు. ఇందిరా నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో 60 ఏళ్లు దాటిన నాలుగు వేల మందికి అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ కోసం సర్వే నిర్వహించి గుర్తించామని తెలిపారు. ఇప్పటికీ గత 40 రోజుల నుండి వారంలో ప్రతి సోమవారం, గురువారం వ్యాక్సిన్ వేస్తున్నామని, ఈ కార్యక్రమం 50 రోజులపాటు ఉంటుందని తెలిపారు. వ్యాక్సిన్ వేయించుకున్న వారికి కొద్దిపాటి జ్వరం రెండు రోజులపాటు ఉంటుందని,

భయాందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అర్బన్ హెల్త్ సెంటర్ ద్వారా సుమారు 25 వేల మంది జనాభాకు వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నామని, ప్రతిరోజూ 60-70 మంది వరకు రోగులకు వైద్య సేవలు పొందుతున్నారని చెప్పారు.

మత్తుకు చిత్తు అవుతున్న యువత

నేడు అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం



ప్రజాశక్తి-తాడేపల్లి

దేశ భవిష్యత్తుకు పునాదులు వేయాల్సిన యువత గమ్మత్తైన మత్తులో పడి చిత్తు అవుతుంది. సమాజ హితం కోరే వారు, అభ్యుదయవాదులు యువత పోకడ పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు మద్యం ఒక్కటే అందుబాటులో ఉండేది. అందులో పెద్ద వయసు పైబడిన వారు దానికి బానిసయ్యేవారు. ప్రస్తుతం నూనూగు మీసాలు రాని యువత కూడా వివిధ రకాల మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారు. దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే చోటే ఈ డ్రగ్స్ మాఫియా వల వేస్తుంది. మొదట్లో తెలిసో తెలియకో ఆ విష కౌగిలిలోకి వెళ్లిపోతున్నారు. ఒక్కసారి దానికి బానిస అయిన తరువాత ఇక వెనక్కి రావడం అనేది జరగడంలేదు. ఫలితంగా శక్తివంతమైన యువత ఈ మత్తు ప్రపంచంలో ఊగుతుంది.

తాడేపల్లి పట్టణం, మండలంలో 42 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. పాఠశాలల సమీపంలో మత్తు పదార్థాల విక్రయాలు జరుగుతున్నాయి. చాక్లెట్ల రూపంలో కూడా ఇవి రావడంతో గుట్టుచప్పుడు కాకుండా పెద్దఎత్తున ఈ వ్యాపారం సాగుతుంది. పసితనం నుంచే మత్తు పదార్థాలకు అలవాటు పడటంతో బాల్యం చిత్తు అయిపోతుంది. భావిభారత పౌరులు తయారు కావాల్సిన పాఠశాలల వద్ద బాలలు మత్తుకు చిత్తు అవుతుంటే అసంఘటిత రంగంలో ఉన్న వేలాది మంది చిన్న వయసు పిల్లలు ఈ మత్తులోకి జారుకుంటున్నారు. సిగరెట్ల రూపంలో కూడా మత్తు పదార్థాలు అందజేస్తున్నారు. తెలంగాణ, ఒరిస్సాతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ఇక్కడకు మత్తు పదార్థాలు దిగుమతి అవుతున్నాయి. పేరెన్నిక గల ఓ కళాశాలలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఉన్నత చదువులు చదువుకోవడానికి ఇక్కడకు వచ్చిన విద్యార్థులు ఈ మత్తులో పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. గతంలో ఎవరైనా బాధలో ఉంటే తాగుతారు, ఇప్పుడు తాగడం కూడా ఓ ఫ్యాషన్ అయిపోయింది. గంజాయ్ లాంటి మత్తు పదార్థాలు కారుచౌకగా తాము నివాసం ఉంటున్న ప్రాంతాలకు రావడంతో యువత వాటి పట్ల ఆకర్షితులవుతున్నారు. వాటికి కూడా డబ్బులు లేక కొంతమంది టైర్లకు పంచర్లు పడితే వాడే సొల్యూషన్‌ను కూడా గుడ్డలో కట్టుకుని గట్టిగా వాసన పీల్చి మత్తులోకి వెళ్తున్నారు. దీని వల్ల చిన్నవయసులోనే వివిధ రకాల జబ్బులతో అనారోగ్యం పాలవుతున్నారు. ఒక్కసారి వీటికి అలవాటు పడిన వారు వారు నిర్వర్తించే బాధ్యతలను కూడా మరిచిపోయే ప్రమాదం పొంచి ఉంది. కొకైన్, గంజాయి లాంటివి తీసుకున్న వారు తీవ్ర ఉద్రేకాలకు లోనవుతారని వైద్యులు చెబుతున్నారు. ఆనందపు అంచుల్లో ఉన్నట్లు ఊహించుకుంటారని చెబుతున్నారు. పిల్లలు దీనికి బానిస కావడం పట్ల వైద్యనిపుణులు ఆందోళన చెందుతున్నారు. దీని వల్ల ఆకలి తగ్గిపోవడమే కాకుండా నిద్ర కూడా సరిగ్గా పట్టదని చెబుతున్నారు. వీటికి తోడు తాడేపల్లిలో కుటీర పరిశ్రమల్లాగా బెల్టు షాపులు సాగుతున్నాయి. కొత్తగా వచ్చిన ప్రభుత్వం గంజాయి ఇతర మత్తు పదార్థాల మీద గట్టి చర్యలు తీసుకుంటామని చెబుతుంది. ఆ మేరకు మంత్రుల నుంచి పోలీసు అధికారుల వరకు ఇప్పటికే కొంత యాక్షన్‌లోకి వెళ్లారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల సరఫరాపై గట్టి నిఘా పెట్టడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరిస్తుంది. ఇవి ప్రకటనలే కాకుండా చేతల్లో కూడా చూపిస్తే అనేక మంది యువకులు ఈ మత్తు ఉచ్చులో పడకుండా కాపాడినట్లు అవుతాం. పాఠశాలల వద్ద కూడా గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - మంగళగిరి

మాదకద్రవ్యాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని వీటి జే ఎం అండ్ ఐ వి టి ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జి నాగేశ్వరావు అన్నారు. మంగళవారం మంగళగిరి లోని వేనిగళ్ల తాతారావు జంజనం మంగళాద్రీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చింతక్రింది కనకయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం పై వ్యతిరేక ప్రచార వారోత్సవాలలో భాగంగా వినూత్నంగా "డ్రగ్ ఫ్రీ సూపర్ హీరో" సెల్ఫీ కాంటెస్ట్ విద్యార్థులతో నిర్వహించారు. విద్యార్థులు అందరు నేను "డ్రగ్ ఫ్రీ సూపర్ హీరో" అని ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీటి జే ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరావు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎంతో ఉన్నతమైన భవిష్యత్తును ఆశించే విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి బంగారు లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వినియోగం ప్రాణాంతకమన్నారు, నార్కోటిక్ డ్రగ్స్ ఎన్ డి పి ఎస్ చట్టం మాదక ద్రవ్యాల నేరాలను చాలా తీవ్రంగా చూస్తుంది అని మరియు జరిమానాలు కఠినంగా ఉంటాయి అని మాదకద్రవ్యాల నేరాలలో శిక్ష మరియు జరిమానా రెండు కూడా కఠినంగా ఉంటాయని అన్నారు అనంతరం మాదక ద్రవ్యాల వినియోగం పై వ్యతిరేక ప్రచార భాగంగా డ్రగ్ ఫ్రీ సూపర్ హీరో సెల్ఫీ కాంటెస్ట్ లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సికె జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రత్నబాబు, నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ బి రమేష్, వి జయపాల్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినీ,విద్యార్థులు

వేంపల్లె షరీఫ్ పుస్తకానికి పురస్కారం

ప్రజాశక్తి-తాడేపల్లి



తాడేపల్లిలో ఉంటున్న రచయిత, ప్రముఖ జర్నలిస్టు డాక్టర్ వేంపల్లె షరీఫ్ రాసిన పరిశోధన పుస్తకం 'టివి ప్రకటనల్లో భాష'కు నెల్లూరు విశాలాక్షి పురస్కారం లభించింది. విశాలాక్ష్మి 15వ వార్షికోత్సవం సందర్భంగా ఏడు విభాగాల్లో ఉత్తమ పుస్తకాలను ఎంపిక చేసి ఈ పురస్కారం ప్రకటించారు. పరిశోధనా విభాగానికి సంబంధించి షరీఫ్ రాసిన పుస్తకం ఎంపికైంది. ఈ నెల 30న నెల్లూరులో జరిగే సభలో నగదు బహుమతితో పాటు పురస్కార ప్రదానం చేయనున్నారు. ఆ మేరకు మంగళవారం రచయిత వేంపల్లె షరీఫ్‌కు నిర్వాహకులు సమాచారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు తెలియకుండానే మనపై ప్రభావం చూపి మన అలవాట్లు, అభిరుచుల్లో మార్పును తెచ్చే శక్తి ప్రకటనలకు ఉందని చెప్పారు. మన సంస్కృతి, భాషపై ప్రకటనలు చూపే ప్రభావాన్ని ఈ పుస్తకంలో తెలిపినట్లు చెప్పారు. ఇప్పటికే ఈ పుస్తకం అనేక యూనివర్సిటీల్లో తెలుగు జర్నలిజం, ఎంబిఏ విద్యార్థులకు రిఫరెన్స్ పుస్తకం కింద ఉందని తెలిపారు. షరీఫ్‌కు అవార్డు ప్రకటించడం పట్ల బాలోత్సవాల రాష్ట్ర కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ, ఎంటిఎంసి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

లోకేష్‌కు పారిశుధ్య కార్మికుల వినతి

ప్రజాశక్తి-తాడేపల్లి



మంత్రి లోకేష్‌కు ప్రజాదర్బార్‌లో వినతి పత్రం ఇస్తున్న కార్మికులు

ఉండవల్లి పంచాయతీలో మహిళా పారిశుధ్య కార్మికులపై లైంగిక వేధింపులతో పాటు సాటి ఉద్యోగులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్న మాజీ ఎమ్మెల్యేకు అనుచరులుగా ఉన్న ఇద్దరు వ్యక్తులపై చర్యలు తీసుకుని విధుల నుంచి తొలగించాలని ఉండవల్లి పారిశుధ్య కార్మికులు మంగళవారం జరిగిన ప్రజాదర్బార్‌లో స్థానిక ఎమ్మెల్యే నారా లోకేష్‌కు వినతిపత్రం అందజేశారు. మహిళా కార్మికులపై ఇష్టానుసారంగా వ్యక్తిగత దూషణలకు దిగడంతో పాటు ఇచ్చే వేతనం కూడా తగ్గించారని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా తమ వేతనాలు పెంచాలని, రైతు కూలీ పింఛను మంజూరు చేయాలని లోకేష్‌ను కోరారు. ఆ ఇద్దరిపై చర్యలు తీసుకుంటామని లోకేష్ వారికి హామీనిచ్చారు.

ఆస్తి పన్ను పెంపును ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు



సమావేశంలో పన్ను పెంపు ఉపసంహరించుకోవాలని బ్యానర్ ప్రదర్శిస్తున్న యజమానులు

ప్రతి ఏటా ఆస్తి పన్ను పెంపుదల విధానాన్ని ఉపసంహరించుకోవాలని అవగాహన సంస్థ కోరింది. మంగళవారం గృహ, నివాసేతర గృహ యజమానుల సమావేశంలో స్థానిక అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి ఏటా 15 శాతం ఆస్తి పన్ను పెంచుతూ గృహ యజమానులపై భారం మోపిందన్నారు. దీంతో ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసి తమ నిరసన తెలిపారని అన్నారు. ఆస్తి పన్ను భారీగా పెంపు, చెత్త పన్ను వసూలు, విద్యుత్ ఛార్జీల భారం తదితరాలపై ఎప్పటి నుండో ఆగ్రహంతో ఉన్న యజమానులు తమ ఆగ్రహాన్ని ఓటు ద్వారా తెలియజేశారన్నారు. కొత్త ప్రభుత్వ ప్రజాభిప్రాయానికి అనుగుణంగా నడుచుకోవాలని కోరారు. మున్సిపల్ అధికారులు ఆస్తి పన్ను వసూళ్లపై చూపించే ఉత్సాహం నగర వాసులకు కనీస వసతులు కల్పించటంలో చూపించాలన్నారు. సిటీ ఓనర్స్ అసోసియేషన్ కార్యదర్శి పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ ఇప్పటికీ గతంలో చెల్లించే దానికన్నా 65 శాతం ఆస్తి పన్ను పెరిగిందని, రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం ఆస్తి పన్ను పెంచే అస్థవ్యస్థ విధానాన్ని రద్దు చేయాలని, రోడ్లు, మంచినీరు, డ్రైనేజి లాంటి కనీస సౌకర్యాలు కల్పించకుండా ఇష్టారాజ్యంగా ఆస్థి పన్ను పెంచిన గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు ఓటు వేశారన్నారు. భవిష్యత్‌లో నివాస, నివాసేతర గృహ యజమానుల సంఘాలను బలోపేతం చేయాలని సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో న్యాయవాది ఎ.హరి, మురళీకృష్ణ ప్రసంగించారు.

తాతల కాలం నుంచి ఈ భూమి నాదే

కటికల పిచ్చయ్య మనుమడు ప్రభుదాస్

ప్రజాశక్తి-తాడేపల్లి

మా తాత కటికల పిచ్చయ్య, తండ్రి నాగభూషణం దగ్గర నుంచి తాడేపల్లి పాత ఐజిసి కంపెనీ పక్కనున్న 1.56 ఎకరాల భూమి తనదేనని పిచ్చయ్య మనవడు కటికల ప్రభుదాస్ వివరణ ఇచ్చారు. ప్రజాశక్తి జిల్లా టబ్లాయిడ్‌లో ఆ స్థలానికి అన్నీ బాలరిష్టాలే శీర్షికన ఈ నెల 24వ తేదీన వచ్చిన కథనంపై ఆయన స్పందించారు. తమ తాత, తండ్రి మిలటరీలో పని చేశారని, అందుకు తాడేపల్లి పంచాయతీలోని 1.56 ఎకరాల భూమిని తమకు ప్రభుత్వం బి ఫారం ద్వారా అందజేసిందని తెలిపారు. 1980 నుంచి ప్రభుత్వ అధికారులు తమ భూమిని కాజేయ డానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. 2011 వరకు తాము తాడేపల్లి పంచాయతీకి క్రమం తప్పకుండా భూమిశిస్తు చెల్లించామని తెలిపారు. కృష్ణనగర్, తాడేపల్లి మున్సిపాలిటీ అయిన తరువాత 2011 నుంచి తమ భూమికి రసీదులు ఇవ్వడంలేదని చెప్పారు. తమ భూమిలో ప్రభుత్వ అధికారులు ముఖ్యంగా గత ఎమ్మెల్యే ఆళ్ల రామ కృష్ణారెడ్డి అధికారులను ఉసిగొల్పారని తెలిపారు. దీనిపై తాము కోర్టుకు వెళ్లి స్టే తీసుకొచ్చామని వివరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ఆటోనగర్ నగర్ వద్ద సోమవారం అర్ధరాత్రి దాటిన తరువాత గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన తెలిసింది. పోలీసుల కథనం ప్రకారం పెదకాకాని పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటో నగర్ హెూండా షోరూం ఎదురుగా ఈ ఘటన జరిగింది. స్థానిక శారదాకాలనీకి చెందిన సయ్యద్ సుభానీ ఆటోనగర్‌లో తన సోదరుడితో కలసి పాత ఇనుము వ్యాపారం చేస్తుంటారు. సోమవారం రాత్రి దుకాణం మూసి నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి చేరుకున్న పెద్ద కాకాని పోలీసులు మతుడి జేబులో లభించిన డ్రైవింగ్ లైసెన్స్ ఆధారంగా మతుడు సయ్యద్ సుభానిగా గుర్తించారు. రుద్రా చారిటబుల్ ట్రస్ట్ వాలంటీర్స్ సాయంతో మతదేహాన్ని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. పెదకాకానిపోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంట చింతలలోనే మండల పరిషత్ కార్యాలయం సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలపాయాలయ్యాడు. సేకరించిన వివరాల ప్రకారం గుంటూరు నుంచి మాచర్ల కు వస్తున్న ఆర్టీసీ అద్దె బస్సు మోటార్ సైకిల్‌పై వెళ్తున్న తీయగూర కోటిరెడ్డిని ఢీకొట్టింది. పెట్రోల్ బంకులో పనిచేసే కోటిరెడ్డి వీధిలోంచి రోడ్డెక్కి క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. తలకు, పొట్టకు గాయాలు కాగా రెంట చింతలలో ప్రథమ చికిత్స అనంతరం నరసరావుపేటకు తరలించారు. ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

వ్యక్తి ఆదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - యడ్లపాడు

వ్యక్తి అదశ్యమైన కేసు యడ్లపాడు పోలీస్‌స్టేషన్‌లో నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని లింగారావుపాలెం గ్రామానికి చెందిన మల్నేని మల్లికార్జునరావు 2022 అక్టోబర్ ఒకటో తేదీన వ్యక్తిగత పనులపై విజయవాడకు వెళ్లి తిరిగి రాలేదు. ఆయన భార్య సీతా మహాలక్ష్మి 1995లోనే మృతి చెందగా, మల్లికార్జునరావుకు తలకు గతంలో ఓ సర్జరీ చేయడంతో జ్ఞాపక శక్తి కొద్దిగా మందగించింది. ఉద్యోగ రీత్యా అమెరికాలో స్థిరపడిన ఆయన పెద్దకుమారుడు మల్నేని రమేష్‌బాబు తండ్రి కనిపించలేదన్న విషయం తెలిసి వీసా సమస్యలతో ఇండియాకు రాలేకపోవడంతో నాటి నుండి బంధు మిత్రులతో వెదికించడం చేసినా ఫలితం లేకుండ పోయింది. ప్రస్తుతం స్వగ్రామానికి వచ్చిన ఎన్నారై రమేష్‌బాబు తన తండ్రి ఆచూకీ కనుగొని తమకు న్యాయం చేయాలంటూ సోమవారం స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. యడ్లపాడు ఎస్ఐ జె శామ్యూల్ రాజీవ్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గురుకులాల్లో సీట్ల భర్తీకి 28న పరీక్ష

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

బాలురు గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ కోసం ఈనెల 28న (శుక్రవారం) ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలురు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఒ.జాన్సన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ పాఠశాలలో 2024-2025 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేసేందుకు ప్రవేశం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.



పారిశుధ్య పనులపై యంత్రాంగం దృష్టి

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

పట్టణ ప్రజలకు సవాలుగా మారిన పారిశుధ్యంపై ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాలతో అధికారులు చర్యలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ షమ్మీ ఆధ్వర్యంలో పట్టణంలోని మురుగు కాల్వల పూడికతీత పనులను మంగళవారం ప్రారంభించారు. వర్షాకాలంలో మురుగునీరు రోడ్లమీద ప్రవహిస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో డయేరియా ప్రబలుతున్న నేపథ్యంలో ముందస్తు చర్యగా మురుగు కాల్వల పూడికలు, డ్రెయిన్ల మరమ్మతులపై యంత్రాంగం దృష్టి పెట్టింది. పూర్తిగా మూసుకోని పోయిన మురుగు కాల్వలను, గడ్డితో కప్పబడిన కాల్వలను కమిషనర్ షమ్మీ దగ్గరుండి యంత్రల ద్వారా బాగు చేయిస్తున్నారు. లక్కరాజు గార్లపాడు రోడ్డులోని వాగులో పూడిక తీయించారు. మురుగునీటి పారుదల సమస్య ఉత్పన్నం కాకుండా నిరంతరం జాగ్రత్త వహించాలని సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు.

ఘనంగా మర్రి శ్రీనాథ్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ కుమారుడు మర్రి శ్రీనాథ్ పుట్టినరోజు సందర్భంగా మర్రి సైనం ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక బాపూజీ వృద్ధాశ్రమంలో కేక్‌ను సోమేపల్లి వెంకటసుబ్బయ్య కేక్ కట్ చేశారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గేరా లింకన్, బైరా వెంకటకోటి, సాతులూరి కోటి, గ్రంధి ఆంజనేయులు, హిదయితుల్లా, వేజర్ల కోటేశ్వరరావు, నార్నె హనుమంతరావు, జమీర్, డేవిడ్, రావూరి దాసు, షేక్ కరీముల్లా, హమద్, బషీర్, కల్యాణ్, ప్రత్తిపాటి విజయ్, నరేంద్ర,షేక్ రఫీ, సింగయ్య, యూనస్ పాల్గొన్నారు.



కేకును కట్ చేస్తున్న అభిమానులు

గ్రామాల్లో టమోటా సెంచరీ!



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

టమోటా ధర పైపైకి ఎగబాకుతోంది. ప్రస్తుతం కిలో ధర బహిరంగ మార్కెట్‌లో రూ.80 లభిస్తుండగా, రిటైల్‌గా రూ.100 విక్రయిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ.110-120 వరకు విక్రయిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం రూ.20-40 వరకు మాత్రమే ధర ఉండగా ఒక్కసారిగా రూ.60కు పెరిగి క్రమంగా రూ.80 నుంచి రూ.100కు చేరింది. రోజుల వ్యవధిలోనే ధర మారుతుండటంతో వినియోగదారుల నో(ట)మాట రావడం లేదు. ప్రస్తుతం ఉత్పత్తి తక్కువుగా ఉండడంతో రానున్న రోజుల్లో ధర మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. ముఖ్యంగా వేసవి తీవ్రత దష్ట్యా పంట దిగుబడులు తీవ్రంగా తగ్గిపోవడంతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ సాగు తగ్గిందని కూరగాయల వ్యాపారులు చెబుతున్నారు.

అన్ని గ్రామాలకూ సాధ్యమైనంత త్వరలో తాగునీరు



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుల్లారావు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికీ స్వచ్ఛమైన తాగునీటిని సాధ్యమైనంత త్వరలో అందిస్తామని ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు అన్నారు. పట్టణంలోని తన నివాసంలో ఆయన్ను పల్నాడు జిల్లా పంచాయతీరాజ్ ఈఈ, పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ (పీఐయూ), ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు మంగళశారం కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జల్‌జీవన్ మిషన్ వంటి కేంద్రప్రభుత్వ పథకాలనూ సమన్వయం చేసుకుని ఇంటింటికీ కుళాయి కనెక్షన్ల ద్వారా రక్షితనీరు సరఫరా చేస్తామని చెప్పారు. పెండింగ్ పనులపై వివరాలడిగి నిలిచిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పాడైపోయిన, పాతబడిన తాగునీటి పైప్‌లైన్ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పగుళ్లు, అపరిశుభ్ర వాతావరణం ఉన్న ప్రదేశాల నుంచి వచ్చే పైపులైన్ల నిర్వహణలో అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతరం నియోజకవర్గంలోని జెడ్‌పి పాఠశాలల హెచ్‌ఎంలు, పోతవరం, నాదెండ్ల కస్తూర్బా గాంధీ విద్యాలయాల వసతిగృహాల సిబ్బంది ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రైల్వేలైన్ అంశాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తా

ప్రజల ఆకాంక్షాలను గౌరవిస్తూ వారి సమస్యల పరిష్కారానికి నిత్యం ప్రయత్నిస్తామని ఎమ్మెల్యే పుల్లారావు అన్నారు. చిలకలూరిపేట రైల్వే లైన్ సాధన సమితి కన్వీనర్ షేక్ సుభాని, సభ్యులు మల్లికార్జున్, నవీన్ తదితరులు పుల్లారావును కలిసి చిలకలూరిపేటకు రైల్వేలైన్ ఏర్పాటుకు గతంలో ఇచ్చిన హామీని గుర్తు చేశారు. దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ చిలకలూరిపేటకు రైల్వేలైన్ అత్యవసరమని, సిఎం చంద్రబాబు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తానని అన్నారు. చిలకలూరిపేటకు రైల్వేలైన్ ఏర్పాటు వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయని, స్థానికంగా పరిశ్రమలకు ఎగుమతి, దిగుమతి సులభతరం అవుతుందని, వివిధ ప్రాంతాల నుంచి ఈ ప్రాంతంలో పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు రవాణా వ్యవస్థ మెరుగుపడే అవకాశం ఉందని అన్నారు. దీంతోపాటు కొండవీడు లాంటి పర్యటక కేంద్రం అభివృద్ధి చెందుతుందని, చిలకలూరిపేటకు రైల్వేలైన్ వల్ల ఈ ప్రాంతం అన్ని విధాలుగా పురోగమిస్తుందని చెప్పారు.

సంతకంతో భూ యజమాని హక్కులకేమీ కాదు..

అర్హతున్న కౌల్దార్లంతా గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలి



సభలో మాట్లాడుతున్న ఏఓ నరేంద్రబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అర్హతున్న కౌలురైతులు గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకుని, ప్రభుత్వ రాయితీలు, పంట రుణాలు పొందాలని నరసరావుపేట మండల వ్యవసాయ శాఖ అధికారి వి.నరేంద్రబాబు సూచించారు. పంట సాగుదారుహక్కు పత్రం (సిసిఆర్‌సి)పై కౌలురైతులకు, భూ యజమానులకు నరసరావుపేట మండలంలోని పాలపాడులో అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ గ్రామంలోని గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారిని కౌల్దార్లు కలిసి తాము ఎవరి పొలం కౌలుకు తీసుకుంటారో దరఖాస్తు రూపంలో భూ యజమాని సంతకంతో ఇవ్వాలని చెప్పారు. అనంతరం గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ వ్యవసాయ సహాయకులు సంయుక్తంగా దరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలించి సిసిఆర్‌సి కార్డు మంజూరు చేస్తారని అన్నారు. కౌలు రైతులకు పాసు పుస్తకం జిరాక్స్ పేపర్‌పై సంతకం పెట్టడం వల్ల భూ యాజమాన్యం హక్కులకు భంగం వాటిల్లదని, తమ భూమి సాగు చేసుకునే కౌలు రైతులకు భూమిపై ఎటువంటి హక్కులు దక్కవని స్పష్టతిచ్చారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి పి.ప్రవీణ్ మాట్లాడుతూ సిసిఆర్‌సి కార్డుల ద్వారా పంట నమోదు చేయించుకున్న రైతులకు పంటల బీమా, ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే నష్టానికి పరిహారం, పంటలకు మద్దతు ధర, ఇతర ప్రభుత్వ రాయితీ పథకాలకు పంట సాగుదారు హక్కు పత్రాలు ఉపయోగపడతాయని వివరించారు. పచ్చిరొట్ట విత్తనాలు ఉపయోగించటం వల్ల నేలలు సారవంతం అవుతాయని, నేలలో సేంద్రీయ కర్బనం పెంపొందించవచ్చని చెప్పారు. రైతు భరోసా కేంద్రాల్లో పచ్చిరొట్ట విత్తనాలను అందుబాటులో ఉన్నాయన్నారు. మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్ పులిమి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాయితీపై వ్యవసాయ పరికరాలు ఇవ్వలేదని, ప్రస్తుత ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేస్తుందని చెప్పారు. వ్యవసాయశాఖ 50 శాతం రాయితీపై ఇచ్చే పచ్చిరొట్ట విత్తనాలను వినియోగించుకోవాలని సూచించారు.

తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

అధికారులకు ఎంపిపి ఆదేశం

ప్రజాశక్తి - దుర్గి

తాగునీరు, పారిశుధ్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపిపి యేచూరి సునీత సాయి శంకర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో మంగళవారం సమీక్షించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లోనూ అవగాహన కలిగించాలని చెప్పారు. మలేరియా, డెంగీ, డయేరియా వంటివి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీళ్ల ట్యాంకులను క్లోరినేషన్‌తో శుభ్ర పర్చాలని, ట్యాంకులు ముందు బ్లీచింగ్ చల్లి శుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ సురేష్ మాట్లాడుతూ క్లీనింగ్, ఫిల్లింగ్ అనంతరం ట్యాంకుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎంపిడిఒ గుప్తా మాట్లాడుతూ పంచాయతీ, వైద్యారోగ్య, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి వనరులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపిడిఒ శంకరరావు ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో 11 గ్రామాల కార్యదర్శులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాటర్ ట్యాంకుల్లో నీళ్లు నింపే సమయంలో ప్రతిరోజు క్లోరినేషన్ చేయాలని, పైపులైన్లు లీకేజీలు అరికట్టాలని, బ్లీచింగ్ చల్లాలని చెప్పారు. డ్రెయినేజీ కాల్వల్లో వేసిన తాగునీటి పైపులను వెంటనే తొలగించాలన్నారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేంద్రరెడ్డి, కార్యదర్శులు కోటేశ్వరరావు, సుబ్బారావు, వెంకయ్య, శెవరి కుమారి పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లు పోస్టులకు 10 దరఖాస్తులు

ప్రజాశక్తి - రెంటచింతల

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి సంబంధించి వివిధ గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పని చేయడానికి 11 గ్రామాలకుగాను 10 గ్రామాల నుంచి 10 దరఖాస్తులు వచ్చాయని ఎంపిడిఒ శంకర్రావు మంగళవారం తెలిపారు. మల్లవరం నుంచి దరఖాస్తులేమీ రాలేదన్నారు. ప్రస్తుతానికి వచ్చిన దరఖాస్తులను పీడీ జోసఫ్ కుమార్‌కు పంపినట్లు తెలిపారు.

28న క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల పట్టణంలోని బంగ్లా గ్రౌండ్‌లో ఈనెల 28 న జూలకంటి నాగిరెడ్డి మెమోరియల్ ఓపెన్ క్రికెట్ టోర్నమెంటు ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు. మొదటి బహుమతి రూ.1,33,318, రెండవ బహుమతి రూ.93,318, మూడవ బహుమతి రూ.63,318, నాలుగవ బహుమతిగా రూ.33318 ప్రదానం చేస్తామని తెలిపారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ రూ.10 వేలు ఇస్తామన్నారు. బెస్ట్ బ్యాట్స్‌మెన్, బెస్ట్ బౌలర్‌తోపాటు ప్రతి మ్యాచ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతులు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ద్వారా అందిస్తామని తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ.3 వేలని, వివరాలకు రామకృష్ణ (పొన్ను) 7337400575, శ్రీవాత్సవ 7416465482ను సంప్రదించాలని సూచించారు.

ఎన్నికలముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు కోరారు. మంగళవారంపెదనందిపాడు లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో సిపిఎం సమావేశం కొత్త వెంకటశివరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పాశం రామారావు మాట్లాడుతూ 50 గ్రామాలకు తాగునీరు, 50 వేల ఎకరాలకు సాగునీరు అందించే గుంటూరు ఛానల్ పొడిగింపునకు వెంటనే నిధులు కేటాయించి పనులు మొదలు పెట్టాలని కోరారు. గత ప్రభుత్వం భూ సేకరణకు నోటిఫికేషన్ ఇచ్చిన నిధులు విడుదల చేయకుండా పక్కన పెట్టేసారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు పెదనందిపాడులో జరిగిన సభలో మాట్లాడుతూ గుంటూరు ఛానల్ ను తమ అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీ ప్రకారం భూ సేకరణకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి. రామాంజనేయులు కూడా ఎన్నికల ప్రచారంలో గుంటూరు ఛానల్‌ను వెంటనే పూర్తి చేస్తామని అన్నారని గుర్తు చేశారు. అదేవిధంగా అంగన్వాడి, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికుల జీతాలను పెంచాలని, వారి ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో రైతు భరోసా కేంద్రాలలో వెంటనే పచ్చిరొట్ట విత్తనాలను అందుబాటులో ఉంచాలని, ఎరువులు, పురుగుమందులు సకాలంలో రైతులకు అందజేయాలని కోరారు. మిచౌంగ్ తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని కోరారు. వ్యవసాయ పనులు ముమ్మరంగా ప్రారంభం అయ్యేంతవరకు ఉపాధి హామీ పనులను కల్పించి వ్యవసాయ కార్మికులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కౌలు రైతులకు భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పంట రుణాలు, ఇతర ప్రభుత్వ పథకాలను అందించాలని కోరారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ మనుగడకు రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ మద్దతు కీలకంగా ఉందని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీలను అమలు జరిగేలా తెలుగుదేశం పార్టీ ఒత్తిడి తీసుకురావాలని కోరారు. సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, సభ్యులు జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, దేవరకొండ శ్రీనివాసరావు, చుక్కా యానాదులు, మర్రి లక్ష్మి, పి భువనేశ్వరి, పి సలీం తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న పాశం రామారావు

డ్రెయిన్లలో పూడికతీత పనులను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు


పూడికతీత పనులు పరిశీలిస్తున్న కమిషనర్

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రధాన ఔట్‌ఫాల్ డ్రైన్లలో పూడికతీత పనులను వేగంగా చేపట్టాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కమిషనర్ బుడంపాడు, సంగడిగుంట, కమ్మశేషయ్య గ్రౌండ్ రోడ్, నల్లచెరువు తదితర ప్రాంతాల్లోని అవుట్‌ఫాల్ డ్రైన్లలో జరుగుతున్న పూడికతీత పనులను ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులతో కలిసి పరిశీలించి, తగు ఆదేశాలు జారీ చేశారు. పనులకు ముందు, అనంతరం ఫొటోలు తీయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో వర్షపు నీరు నిలిచి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఇంజినీరింగ్, పట్టణప్రణాళిక, ప్రజారోగ్య అధికారులు సమన్వయంతో పూడికతీత పనులు చేపట్టాలన్నారు. వర్షాలకు ఎక్కడా వర్షపునీరు నిల్వ ఉండకుండా అధికారులు భాధ్యత తీసుకోవాలన్నారు. ప్రధాన అవుట్‌ఫాల్ డ్రైన్లలో పూడికతీత పనులు త్వరగా పూర్తిచేసి, ప్రతి ఏడాది వర్షాలకు పొంగే ఇంటర్నల్ డ్రైన్లలో కుడా పూడిక తీయడానికి, వాటిపై ఉన్న ఆక్రమణల తొలగింపునకు ఇంజినీరింగ్, పట్టణప్రణాళిక, ప్రజారోగ్య విభాగాలు సమన్వయంతో ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. పూడికతీత పనులను ఎమినిటి కార్యదర్శులు దగ్గరుండి పర్యవేక్షణ చేయాలన్నారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో స్థానికుల సంతకాలు తీసుకోవాలని, డ్రైన్ పూర్తి డెప్త్ వరకు పూడిక తీయాలన్నారు.పర్యటనలో ఎస్.ఈ. శ్యాం సుందర్, ఎంహెచ్‌ఓ(ఎఫ్ఏసి) మధుసూదన్, ఈఈలు కోటేశ్వరరావు, కొండారెడ్డి, ఎస్.ఎస్.లు రాంబాబు, ఆయుబ్ ఖాన్, డిఈఈ శ్రీధర్, ఏఈలు సునీల్ కుమార్, రాంబాబు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.


విరాళాన్ని అందజేస్తున్న నరశింహరావు

నిత్య అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - తెనాలి

పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవస్థానంలో నిత్య అన్నదానం కార్యక్రమానికి తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన బైరపనేని నరసింహారావు తన భార్య జయమ్మ జ్ఞాపకార్థం మంగళవారం రూ.లక్ష విరాళాన్ని అందించినట్లు దేవస్థాన ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి దాసర శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నదాన కార్యక్రమానికి విరివిగా విరాళము సమర్పించి సహకరించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. దాతకు ప్రత్యేక దర్శనం చేయించి, సత్కరించారు.

తేనెటీగల పెంపకంతో అదనపు ఆదాయం

ప్రజాశక్తి-గుంటూరు : పంట దిగుబడులు పెంచడంలో తేనెటీగలు ప్రధాన పాత్ర పోషిస్తాయని, హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ వివిఎస్.ధర్మాజ అన్నారు. నాబార్డు సహకారంతో రైతునేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేంద్రియ సాగు విధానం, కషాయాలు, మిశ్రమాల తయారీతో పాటు రైతులు పండించిన వ్యవసాయ దిగుబడులకు విలువ జోడింపు వంటి అంశాలపై కొర్నెపాడు గ్రామంలోని రైతునేస్తం ఫౌండేషన్‌లో జరుగుతున్న మూడు రోజుల శిక్షణ మంగళవారం ముగిసింది.ఈ సందర్భంగా ధర్మాజ మాట్లాడుతూ పరపరాగ సంపర్కానికి తేనెటీగలు బాగా ఉపయోగపడతాయని, ప్రస్తుత జీవనశైలి, రైతులు పంటలసాగులో ఉపయోగించే విషరసాయనాల వలన తేనెటీగలు అంతరించిపోతున్నాయన్నారు. తేనెటీగలు అంతరిస్తే మనిషి మనుగడే ప్రశ్నార్థకం అవుతుందన్నారు. కాబట్టి సహజ సిద్ధంగా ఉండే తేనెటీగలతో పాటు అవకాశం ఉన్న వారు తేనెటీగలను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. తేనెటీగల పెంపకంతో ఆదాయం పొందడంతో పాటు వ్యవసాయంలో పంట దిగుబడులు పెరిగి రైతులకు ఆదాయం పెరుగుతుందన్నారు.అనంతరం శిక్షణకు హాజరైన సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో సేంద్రియ రైతులు మీసాల రామకృష్ణ, శబరీనాథ్, రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ యడ్లపల్లి వేంకటేశ్వరరావు పాల్గొన్నారు.



శిక్షణకు హాజరైన రైతులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ధర్మా

హంస అమరావతి తాలూకా అధ్యక్షులుగా ఎస్‌కె అబ్దుల్ కరీం

ప్రజాశక్తి - తుళ్లూరు : హంస (హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్) అమరావతి తాలూకు అధ్యక్షులుగా ఎస్ కె అబ్దుల్ కరీం ఎంపికయ్యారు. అమరావతి తాలూకా కార్యవర్గం కాలపరిమితి ముగియడంతో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అరవపాల్ ఆదేశాల మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు బి నాగవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. అధ్యక్షులుగా ఎస్ కె అబ్దుల్ కరీంతో పాటు కార్యదర్శిగా ఆర్ సందీప్ కుమార్, కోశాధికారిగా జి పద్మావతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేషన్ జిల్లా ట్రెజరరీ బి వెంకటప్పయ్య ఎన్నికల అధికారిగా, సహాయ ఎన్నికల అధికారిగా ఎమ్‌డి షరీఫ్,బి కిరణ్ వ్యవహరించారు.





డిజిపిని కలిసిన ఎమ్మెల్సీ ఏసురత్నం

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

వైసిపి ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మంగళవారం మంగళగిరిలో డిజిపి ద్వారకా తిరుమలరావును కలిశారు. గతంలో పోలీసు శాఖలో డిఐజిగా పనిచేసిన చంద్రగిరి ఏసురత్నం ద్వారకా తిరుమలరావుతో ఉన్న పరిచయం నేపథ్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. పోలీసుశాఖకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు.



నర్సింగ్ కళాశాలలో మాదల శకుంతల సంస్మరణ సభ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక తారకరామ నగర్, శ్రీనివాస నగర్ కాలనీలోని మాదల శకుంతల భాస్కర్ నర్సింగ్ కళాశాల విద్యార్థులు మాదల శకుంతల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపకులు, చైర్మన్ మాదల రత్నగిరిబాబు, జనచైతన్య హౌసింగ్ ప్రైవేటు లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మాదల సుధాకర్, మాదల చైతన్య మాదల శ్రీరామ్ భాస్కర్, డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, నామినేని కోటేశ్వరరావు, కళాశాల ట్రెజరర్ గోపిచంద్, ప్రిన్సిపాల్ బిందు తదితరులు పాల్గొన్నారు



గడ్డిపాడు ఎంపియుపి స్కూల్లో విద్యార్థి కిట్స్ పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక గడ్డిపాడులోని ఎంపియుపి స్కూల్లో మంగళవారం స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ హాజరై కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లి దండ్రు లను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని వసతుల్ని, ఉపాధ్యాయుల నైపుణ్యాన్ని ఉపయోగించుకొని ఉన్నత శిఖ రాలకు బాటలు వేసు కోవాలన్నారు. 6-14 ఏళ్ల పిల్లలు అందరూ స్కూల్లో నమోదై విద్య నేర్చుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని మండల విద్యాశాఖాధికారి-1 బలిరామ్, ఎంఇఒ-2 శంకర రాజు, పాఠశాల హెచ్‌ఎం వి.శ్రీనివాసరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న డిఇఒ

బడిఈడు పిల్లలందర్నీ బడిలో చేర్పించాలి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ మంగళవారం గుంటూరు రూరల్ మండలంలోని పెదపలకలూరు జెడ్పీ ఉన్నత పాఠశాలను, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పరిశీలించారు. ఉపాధ్యాయులతో డిఇఒ మాట్లాడుతూ బడిఈడు పిల్లలందర్నీ పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషి చేయాలన్నారు. విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ పాఠ్యపుస్తకాలు త్వరితగతిన అందించాలన్నారు. నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా రోజువారీ కార్యక్రమాలు విజయవంతం చేయాలన్నారు.



80మంది మహిళలకు టిడిపి ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజి శాఖల మంత్రి నారా లోకేశ్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా తాడేపల్లి పట్టణం, తాడేపల్లి రూరల్ మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళవారం ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. మంగళగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగు మహిళల ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి వింజమూరి ఆషాబాల, తాడేపల్లి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ కొయ్యగూర మహాలక్ష్మి, మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపుడి వైష్ణవి, అన్నే కుసుమ, బొర్రా కృష్ణ వందన పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - పెదకూరపాడు



చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అఖిలభారత పద్మశాలి సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్లాపల్లి సత్యం అన్నారు. మండలంలోని లగడపాడులో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పద్మశాలిలు కూడా రాజకీయంగా సాధికారత దిశగా అడుగులు వెయ్యాలన్నారు. చేనేత పరిశ్రమ పునర్జీవం పొందాలని, అందుకోసం చేనేత రంగంలో సాంకేతికత అందిపుచ్చుకోవాలని సూచించారు. పద్మశాలిల ఐక్యత కోసం, హక్కుల సాధన కోసం కృషి చేస్తానన్నారు. ఇదిలా ఉండగా నూతనంగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఆయన్ను పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



డిజిపిని కలిసిన కోటేశ్వరరావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర డిజిపిగా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ ద్వారక తిరుమలరావును మంగళగిరిలోని డిజిపి కార్యాలయంలో రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సహాయ సంస్థ మాజీ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డిజిపిని సత్కరించారు. డిజిపి కార్యాలయ ముఖద్వారం వద్ద వికలాంగుల కోసం 2016 చట్టం ప్రకారం ర్యాంప్ ఏర్పాటు చేయాలని డిజిపిని కోరారు. రాష్ట్రంలో గాడి తప్పిన పోలీస్ వ్యవస్థను సరైన మార్గంలో నడిపించి ప్రజల మన్ననలు పొందాలని కోరారు.

టిడిపి పార్లమెంటరీ నేతగా కృష్ణదేవరాయలు నియామకంపై హర్షం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయులను టిడిపి పార్లమెంటరీ పార్టీ నేతగా నియమించడం హర్షణీయమని టిడిపి మాచర్ల మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ అన్నారు. మంగళవారం విజయపురిసౌత్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. లావు శ్రీకృష్ణ దేవరాయులు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని చెప్పారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డితో కలిసి మరింత అభివృద్ధి చేస్తారన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర రాజధాని అమరావతి ప్రపంచంలోనే గొప్ప పేరు ప్రఖ్యాతులు పొందుతుందని చెప్పారు

ఘనంగా ఆలయ ప్రథమ వార్షికోత్సవం

ప్రజాశక్తి-ఈపూరు



మండలంలోని కొండముట్లలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టిడిపి పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, మాజీ ఎంపీపీ బైలడుగు రామయ్య, నాయకులు ముంద్రు రామకృష్ణ, నడిపూడి నరేంద్ర, నలబోతుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వైద్యాన్ని లాభాపేక్షతో కాకుండా సేవాదృక్పథంతో చూడాలి

- ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు
- అంజిరెడ్డి హాస్పిటల్ సందర్శన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అనేక విభాగాల్లో అరుదైన వైద్య చికిత్సలకు చిరునామాగా అంజిరెడ్డి హాస్పిటల్ నిలిచిందని ముంబై, బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ, గుంటూరు వంటి మహా నగరాల్లో జరుగుతున్న అధునాతన వైద్య చికిత్సలు, ఆపరేషన్లు డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్‌లో నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని సత్తెనపల్లి రోడ్డులో గల డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్‌ను ఎమ్మెల్యే మంగళవారం సందర్శించారు. వైద్య రంగాన్ని లాభాపేక్షతో కాకుండా అంకితభావంతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్‌లో ఇటీవల చెవిటి, మూగ పిల్లలకు



విలేకర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ఆస్పత్రి వైద్యులు

కాక్లియర్ ఇంప్లాంటేషన్ ఆపరేషన్లు విజయవంతం అయ్యాయని, వీరికి పరికారాలను ఎమ్మెల్యే స్విచ్ ఆన్‌చేసి ప్రారంభించారు. డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్‌లో మొట్టమొదటిసారిగా ఎఎస్‌డి క్లోజర్ (అట్రియల్ సెప్టల్ డిఫెక్ట్) సహాయంతో పేషెంట్‌కు గుండె గదులను వేరుచేసి మిషన్ ద్వారా పేషెంట్ ప్రాణాలు కాపాడిన డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ వైద్య బృందాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. దీంతో పాటు ఇప్పటికి 100 మందికి పైగా మూగ, చెవుడు పిల్లలకు కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్‌లు విజయవంతంగా నిర్వహించిన అరుదైన రికార్డ్ డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ సొంతం చేసుకుందన్నారు. అత్యాధునిక వైద్య పరికరాలతో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న అంజిరెడ్డి హాస్పిటల్ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు. డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చాగంటి వారిపాలేనికి చెందిన మహిళ తీవ్రమైన గుండె నొప్పితో తమ హాస్పిటల్‌లో సంప్రదించగా గుండె వైద్య నిపుణులు డాక్టర్ కోట శబరి గిరీష్ పరీక్షలు నిర్వహించి రోగి గుండెలో 2 గదులకు ఉన్న రంధ్రాన్ని గుర్తించి ఆపరేషన్ చేశారని వివరించారు. నరసరావుపేట పట్టణంలో ఇలాంటి సంక్లిష్టమైన ఆపరేషన్లు విజయవంతం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ వైద్య సేవలను పల్నాడు, పక్క జిల్లాల ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని కోరారు.

కక్షసాధింపు చర్యలుండవు : ఎమ్మెల్యే ప్రవీణ్

ప్రజాశక్తి - పెదకూరపాడు



అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. ఈ మేరకు తన కార్యాలయంలో నాయకులతో ఆయన మంగళవారం సమావేశమయ్యారు. కక్ష సాధింపు చర్యలు ఉండవని, ప్రజలందరూ మెచ్చే విధంగా పాలనందిస్తామని చెప్పారు. నాయకులంతా సమన్వయంతో కలిసి ముందుకెళ్లాలన్నారు. జనసేన, బిజెపి నాయకులను తగిన ప్రాధాన్యం ఇస్తామన్నారు. ప్రజలందరూ ఆశీర్వదిస్తేనే తాము అధికారంలోకి వచ్చామని, విభేదాలేమీ లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ అన్ని పనుల్లో సహకరిస్తామని చెప్పారు.

పక్కాగా వాటర్ ట్యాంకర్ల క్లోరినేషన్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

డయేరియా నియంత్రణ, పారిశుధ్యంపై నరసరావుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ కెఎఎస్ రవికాంత్ ఆధ్వర్యంలో మంగళవారం సమీక్షించారు. వాటర్ ట్యాంకులను సకాలంలో శుభ్రపరచాలని, శుభ్రపరిచే తేదీని ట్యాంక్ వద్ద ప్రదర్శించాలని చెప్పారు. శుభ్రత సమయంలో ప్రజాప్రతినిధులు, స్థానికులకు సమాచారం ఇవ్వాలన్నారు. దోమలు నిర్మూలన, మలేరియా, డెంగీ వ్యాధుల నియంత్రణ కోసం ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. నీటి నిల్వలు రోజుల తరబడి ఉండకుండా చూడాలని సూచించారు. వాటర ట్యాంకర్లకు టెయిల్ ఎండ్‌లో పారామీటర్ 0.2 పిపిఎం ఉండేలా చూడాలని ఆర్‌డబ్ల్యుఎస్ బాష కోరారు. సమావేశంలో ఇఒపిఆర్‌డి కెవి.శివప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో వివిధ శాఖల అధికారులు

సత్రశాల ఆలయానికి టిటిడి విగ్రహాలు

ప్రజాశక్తి - రెంటచింతల

కృష్ణానది ఒడ్డున గల ప్రముఖ శైవక్షేత్రమైన సత్రశాలలోని శ్రీగంగా బ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయానికి టిటిడి బోర్డు రెండో విడతగా సిద్ధి బుద్ధి గణపతి, అన్నపూర్ణేశ్వరి, శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యస్వామితోపాటు మరో నాలుగు విగ్రహాలను అందజేసినట్లు సత్రశాల ట్రస్టు బోర్డు చైర్మన్ బి.బ్రహ్మారెడ్డి తెలిపారు. ఈ విగ్రహాల మంజూరు నిమిత్తం తమ వంతు వాటాగా రూ.1.93 లక్షలు చెల్లించామన్నారు. గతంలో పంచలోహ విగ్రహాలైన శివపార్వతులు, రామలక్ష్మణుడు, వీరభద్రుని విగ్రహాలను అందజేశారన్నారు. నవంబర్‌లో స్పటిక స్పర్శ శివలింగాన్ని రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ నుంచి తెచ్చి ఇక్కడ ప్రతిష్ఠించినట్లు తెలిపారు.

పూతలపట్టు ఎమ్మెల్యేను కలిసిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు

ప్రజాశక్తి - విజయపురిసౌత్



పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్‌ను ఏపీయూడబ్ల్యూజే నాయకులు మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మురళీమోహన్ చిత్తూరు జిల్లా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షునిగా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ, జర్నలిస్టుల ఉన్నతికి అహర్నిశలు శ్రమించారని ఈ సందర్భంగా నాయకులు అన్నారు. ప్రజలకు మరింత సేవ చేయడానికి రాజకీయాల్లోకి అడుగుపెట్టి, పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యేగా గెలవడం గొప్ప విషయమన్నారు. అనంతరం జర్నలిస్ట్‌లకు సంబంధించిన పలు అంశాల గురించి చర్చించారు. వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర జిల్లా నాయకులు, పల్నాడు జిల్లా నాయకులు దాసరి భువన్, మురళి రాజు, నాగరాజు, కొత్తమాసు శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
బుధవారం 26 జూన్ 2024

డయేరియా నియంత్రణకు పకడ్బందీ చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి - మంగళగిరి

డయేరియా నియంత్రణకు పగడ్బందీ చర్యలు చేపడుతున్నట్లుగా మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ వి నిర్మలా కుమార్ అన్నారు. మంగళవారం మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయంలోని కౌన్సిలు హాలులో స్టాప్ డయేరియా క్యాంపెయిన్-2024 నియంత్రణ అవగాహన కార్యక్రమాలను ప్రారంభించి మాట్లాడుతూ డయేరియా నియంత్రణ కార్యక్రమాలకు అధికారులతో ప్రత్యేక టాస్కోర్స్ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమాల నిర్వహణపై టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులకు సూచనలిచ్చామన్నారు. టాస్క్ ఫోర్స్ కమిటీ క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలన్నారు. నీటి సరఫరా పర్యవేక్షణ, నీటి నాణ్యత కోసం ఆర్సీ హెచ్, ఈకోలై పరీక్షలు చేయడం, లీకేజీలను నివారిం చడం తదితర పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఎస్ ఈని ఆదేశించారు. అంగన్వాడీ వర్క ర్లతో సమన్వయం చేసుకొని మూడేళ్ల లోపు పిల్లలకు పౌష్టికాహారం అందేలా చూడడం, గర్భిణులు, బాలింతలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సీడీపీవోకు సూచించారు. నగరంలో పారిశుధ్య నిర్వహణ, ఇళ్ల నుంచి చెత్త సేకరణ, డ్రైనేజీల్లో పూడిక తీయడం,



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

ఫాగింగ్ చేపట్టడం, దోమలు, కీటకాల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులు భోజనానికి ముందు చేతులు కడిగేలా అవగాహన కల్పించడం, డయేరియా నియంత్రణ, ఓఆర్ఎస్, జింక్ వినియోగంపై వకృత్వ, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని ఎంఈవోలకు సూచించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమ న్వయం చేసుకొని వార్డు సచివాలయాలు, రాత్రి వసతి కేంద్రాలు, హోటల్స్ ఇతర ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. కార్యక్రమం లో జిల్లా ఇమ్యూనైజేశన్ అధికారి సుబ్బరాజు, ఎంపీ హెచ్ఈఓ వెంకటేశ్వరరావు, ఎంపిడిఓ రాఘవేంద్ర నాథ్, ఏసి పిడిఓ సరిత, కార్పొరేషన్ పరిధిలో ఉన్న యూపీహెచ్సీ వైద్యాధికారులు, పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వార్డుల్లో కమిషనర్ పర్యటన

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ వి నిర్మల్ కుమార్ మంగళగిరి పట్నంలోని ఇస్లాం పేట (8వ సచివాలయం) పరిధిలో పర్యటించి పారిశుధ్య పనులను మంగళవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ పరిధిలోని పారిశుధ్య కార్మికులు అందరూ సరైన సమయపాలన పాటిస్తూ సమయానికి విధులకు హాజరయ్యేలా చూడాలని సెక్రెటరీ లకు ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా రోడ్లను,వీధుల ను మరియు డ్రైయిన్ ల ను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అలానే ఎటువంటి పైపు లీకేజీలు ఉండకుండా ఎమినిటీ సెక్రటరీలు తమ తమ వార్డులో పర్యటించి ఆయా సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీ హెచ్ఇఓ వెంకటేశ్వరరావు, ఫిట్టర్ లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి సమస్యను పరిష్కరించాలి

ప్రజలకు అధికారులు జవాబుదారీగా లేకుంటే చర్యలు

ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర

ప్రజాశక్తి - చేబ్రోలు

ప్రభుత్వ అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ఇందులో రాజీపడే ప్రసక్తే లేదని, ఇష్టానుసారం వ్యవహరిస్తే చర్యలు తప్పవని స్థానిక శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందితో మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ప్రసంగించారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయల కల్పన, ప్రజాసమస్యల పరిష్కారంపై ఆయా శాఖల అధికారులు, సిబ్బంది,పని తీరు మార్చుకోవాలని కోరారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఇప్పటివరకు చేసిన, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించి నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మండలంలో ఎక్కడ చూసినా నీటి సమస్య నెలకొందని ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. ఇంటింటికీ నీటి కుళాయిలు ఏర్పాటు చేసేందుకు పైప్ లైన్ల నిర్మాణం వంటివి చేపట్టాలన్నారు. దీనిపై పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చిన ప్రజలను గౌరవించి వారికి అవసరమైన పనులు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క అధికారి, ఉద్యోగిపై ఉందని ఆయన గుర్తుచేశారు.

డయేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - దుగ్గిరాల

డయేరియా బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు జబ్బు బారిన పడినట్లయితే తీసుకోవాల్సిన తక్షణ చర్యలను స్థానిక పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ అబ్దుల్ రెహమాన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆహారం తయారు చేసినప్పుడు మరియు పిల్లలకు పెట్టేటప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని అదే విధంగా మల విసర్జన చేసినప్పుడు చేతులు శుభ్రపరచుకోవాలని పిల్లలను బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కుటుంబంలోని సభ్యులు ముఖ్యంగా పిల్లలు, వృద్దులను గమనిస్తూ ఉండాలన్నారు. డయేరియాకు ప్రతి హెల్త్ సెంటర్లో ఓఆర్ఎస్ జింక్ ఉచితంగా అందించటం తో పాటు తక్షణ వైద్య సేవలు అందిస్తారన్నారు. పి.హెచ్.సి సెంటర్లో అన్ని రకాల మందులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. డయేరియా బ్యాక్టీరియా మరియు వైరస్ వలన సంక్రమించే అంటూ వ్యాధి అని ప్రజలు దీని పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. . జూలై ఒకటో తేదీ నుండి ఆగస్టు 31వ తేదీ వరకు స్టాప్ డయేరియా పేరుతో హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాం కు సంబంధించిన మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం తోపాటు ర్యాలీని నిర్వహించారు. ఆరోగ్య సిబ్బందితోపాటు అంగన్వాడీలు ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీరాజ్



రెవెన్యూ తదితర సిబ్బంది ఈ అవగాహన సదస్సులో పాల్గొన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ కే రవి బాబు ఈమని పిహెచ్సి డాక్టర్ రహిమున్నీ సా ఈవో పి ఆర్ డి శ్రీనివాసరావు వైద్య సిబ్బంది జానమ్మ శ్రీనివాసరావు సుబ్బారావు ఎంబీసీ రాజు ఐసిడిఎస్ సిబ్బంది వాణి భవాని తదితరులు పాల్గొన్నారు.



డ్రెయినేజీలో వ్యర్థాలను వేస్తున్న హోటల్ వారు

ఎస్సీ ఎస్టీ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షునిగా మస్తాన్

ప్రజాశక్తి - మంగళగిరి



నియామక పత్రాన్ని అందజేస్తున్న బి రాజారావు

మంగళగిరిలో ఆంధ్ర ప్రదేశ్ ఎస్సీ ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తాడికొండ నియోజకవర్గ అధ్యక్షునిగా తుళ్లూరు మండలం మల్కాపురం గ్రామానికి చెందిన చీలి మస్తాన్ ను నియమిస్తూ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు తన కార్యాల యంలో మంగళవారం మస్తాన్‌కు బుల్లా నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం రాజారావు మాట్లాడుతూ నూతనంగా నియ మితులైన మస్తాన్ తాడికొండ నియోజకవర్గంలో ఎస్సీ ఎస్టీల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరి ష్కరించడంతోపాటు, కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల నుంచి వచ్చే సంక్షేమ పథకాలు వారికి అందే విధంగా కృషి చేయా లన్నారు.

3594 కౌలు రైతు కార్డులు మంజూరు : ఎఓ

ప్రజాశక్తి - పెదనందిపాడు

పెదనందిపాడు మండలంలో 3594 కౌలు రైతు కార్డులు మంజూరు చేయాలని మండల వ్యవసాయ అధికారిణి బి సుధారాణి తెలిపారు.మంగళవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ అధికారులు మరియు వ్యవసాయ సిబ్బంది సమావేశంలో ఆమె మాట్లాడుతూ టార్గెట్ కు అనుగుణంగా మండలంలో కౌలు రైతు కార్డులు మంజూరు చేయాలని, కౌలు రైతు కార్డుల ప్రయోజనాల గురించి రైతులకు అవగాహన కల్పించి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఆర్‌బికెల్లో పచ్చిరొట్ట విత్తనాలు 50శాతం రాయితీతో అందుబాటులో ఉన్నాయని, భూసారాన్ని పెంపొందించు కునేందుకు రైతులు పచ్చిరొట్ట విత్తనాలను వినియోగించు కోవాల్సిందిగా కోరారు. అనంతరం వ్యవసాయ సిబ్బందితో భూసార పరీక్షల నిమిత్తం వరగాని గ్రామానికి వెళ్లారు. మండలంలో ఇప్పటివరకు 400 మట్టి నమూనాలను సేకరించామని, భూసార పరీక్షల వల్ల భూమిలో పోషకాల స్థాయిని తెలుసుకొని తగు మోతాదులో ఎరువులు, సూక్ష్మ పోషకాలు వినియోగించుకోవడం వల్ల రైతులకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కోటేశ్వరరావు, గ్రామ రెవెన్యూ అధికారులు మరియు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



వరగానిలో భూసార పరీక్షల కోసం మట్టి నమూనాలు సేకరిస్తున్న సిబ్బంది

యుద్ధ ప్రాతిపదికన కాల్వల పూడిక తీత


ప్రజాశక్తి - తెనాలి : మురుగు కాలువల్లో వ్యర్థాలు తొలగింపు వేగవంతంగా జరుగుతుంది. స్థానిక బోస్ రోడ్డులోని స్వరాజ్ టాకీస్ కూడలిలో సైడు డ్రెయిన్లలో మేటవేసిన వ్యర్థాల తొలగింపు ప్రక్రియ మున్సిపల్ అధికారులు మంగళవారం చేపట్టారు. కాలువలపై ఉన్న బండలు, ఇనుప రేకులు తొలగించారు. కాలువల్లో కాళీ బాటిల్స్, ప్లాస్టిక్ కవర్లు, కొబ్బరి బొండాలు వంటి వ్యర్థాలు పెద్దమొత్తంలో బయటపడ్డాయి. తీసే కొద్దీ గుట్టలు గుట్టలుగా బయటపడుతున్న వ్యర్థాలు, పెద్ద ఎత్తున మేట వేసిన బురద ఇసుక బయటకు తీయటం కార్మికులకు కష్టసాధ్యమైంది. ఏళ్ళ తరబడి వ్యర్థాలు తొలగింపు చర్యలు లేకపోవడంతో ఈ పరిస్తితి ఏర్పడిందని స్థానికులు అంటున్నారు. వ్యర్థాలు తొలగింపు ప్రక్రియను శానిటరి ఇన్స్పెక్టర్ లు, వార్డు శానిటరీ సెక్రటరీలు పర్యవేక్షించారు.



మురుగు తొలగింపు చర్యల్లో మున్సిపల్ కార్మికులు

రైతులకు ఫౌండేషన్ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : ఎంటిఎంసీ పరిధిలోని చిర్రావూరు గ్రామంలో లైబ్రరీ సెంటర్‌పలో మంగళవారం ఎకరాకు 25 కేజీల బ్యాగ్ చొప్పున రైతులకు ఫౌండేషన్ విత్తనాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా టీడీపీ, జనసేన, మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, సామల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు 50శాతం సబ్సిడీ కింద ఫౌండేషన్ విత్తనాలు ఇస్తున్నామని రైతు బాగున్నప్పుడే దేశం కూడా బాగుంటుందని అన్నారు. అలానే రైతు సంతోషంగా ఉండే విధంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. రైతులకు సంబంధించిన పరికరాలు ఎరువు మందులు, పురుగుమందులు,సబ్సిడీ విత్తనాలు,అదేవిధంగా పంట సమయంలో గోన్ సంచులు, టార్ఫన్ పట్టాలు, అవి కూడా అందేవిధంగా చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మంగళగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు జి .శ్రీనివాస్ రెడ్డి. మండల వ్యవసాయ అధికారి ఏ . శ్రీనివాసులు, చిర్రావూరు వి హెచ్ ఏ శాంతశ్రీ,గ్రామ టీడీపీ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు, తాడేపల్లి మండల జనసేన ప్రధాన కార్యదర్శి లాల్ చంద్ తదితరులు పాల్గొన్నారు.



హోటల్ యజమానుల తీరుతో డ్రెయినేజీలు దుర్గంధం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పోలీస్ స్టేషన్ ఎదుట గౌతమబుద్ధ రోడ్డు వెంబడి ఉన్న ఓ వెజ్ టిఫిన్ అండ్ భోజనం హోటల్ సిబ్బంది మంగళవారం సాయంత్రం వర్షం కురిసే సమయంలో హోటల్లోని భోజనం చేసిన ఇస్తర్లు, టిఫిన్ కు వాడిన ఆకులు, టీ గ్లాసులు తదితర వేస్టును మొత్తం తీసుకొని డ్రైనేజీ లో పోయడం హోటల్ యజమానుల నిర్లక్ష్యానికి నిదర్శనం పడుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు. నగరపాలక సంస్థ పారిశుధ్య సిబ్బంది ట్రాక్టర్లు రావడం లేదో... హోటల్ సిబ్బంది పారిశుధ్య సిబ్బంది ట్రాక్టర్ వద్దకు వెళ్లలేకపోతున్నారో... నగరపాలక సంస్థ అధికారులు అంటే భయం లేదో... ప్రజలకు అర్థం కాని ప్రశ్నగా ఉంది. ఈ విధంగా డ్రైనేజీలో వేస్ట్ ను పడేసే వారిపై చర్యలు తీసుకోకపోతే డ్రైనేజీలో నీరు నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతూ అంటూ రోగాలు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గేదెల వ్యాపారి ఆచూకీ కోసం ఫిర్యాదు

ప్రజాశక్తి దుగ్గిరాల

మండలంలోని పేరు కలపూడి గ్రామానికి చెందిన గేదెల వ్యాపారి చప్పిడి సాయిబాబు ఆచూకీ తెలియటం లేదని అతని అల్లుడు మైల అంకరాజు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈనెల 14వ తేదీన ఎడ్లు కొనుగోలు నిమిత్తం 80000 రూపాయలు తీసుకొని వెళ్లినట్లు తెలిపారు. 15వ తేదీ ఫోన్ చేయగా తాను విజయవాడలో ఉన్నట్లు సాయిబాబు తెలిపారు. కానీ 16వ తేదీ నుండి ఫోన్ స్విచ్ ఆఫ్ అయింది సాయిబాబు ఏలూరు క్రోసూరు తదితర ప్రాంతాల నుండి గేదెలు ఎడ్లు కొనుగోలు చేస్తుంటారని అల్లుడు తెలిపారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ అశ్విని కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైతులకు బ్యాంకర్లు విరివిగా రుణాలివ్వాలి

పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీ కేష్ బి లత్కర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రుణాలు అవసరం ఉన్న అర్హులైన ప్రతి పేద రైతులను గుర్తించి వారికి రుణాలు అందించే విధంగా బ్యాంకర్లు చర్యలు చేపట్టాలని జిల్లా కలక్టర్ శ్రీకేశ్ బి లత్కర్ అన్నారు. మంగళవారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట కలెక్టరేట్‌లో బ్యాంకర్లు, సంబందిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. డిసెంబరు-2023 నుండి మార్చ్ -2024 త్రైమాసికానికి సంబంధించి డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటి మరియు డిస్ట్రిక్ట్ లెవల్ రివ్యూ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాస్థాయి బ్యాంకర్ల సమావేశానికి సంబందిత బ్యాంక్ కంట్రోలర్లు మరియు సంబంధిత జిల్లా అధికారులు విధిగా హాజరుకావాలని అప్పుడే సమావేశానికి పూర్తి స్థాయి నిర్వహణకు అవకాసం ఏర్పడుతుందని అభిప్రాయ పడ్డారు. సమావేశానికి గైర్హాజరు అయిన బ్యాంకర్లు, అధికారుల నుండి వివరణ సేకరించాలని సంబంధిత యల్.డి.యంకు ఆదేశించారు. రాబోయే సమావేశాలకు అందరు హాజరయ్యేలా చూడాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 283 బ్యాకులు ఉన్నాయని, కొత్తగా ఏమైనా బ్రాంచ్ లు ప్రారభామవుతున్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు. రానున్న త్రైమాసిక సమావేశానికి బ్యాంకుల వారీగా పూర్తి స్థాయిలో నివేదిక రూపొందించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పలు పథకాలపై సమీక్షించారు. రుణాల మంజూరులో బ్యాంకర్లు సహకరించాలన్నారు. టిడ్కో గృహాలకు సంబంధించి యల్.డి.యం, మెప్మా అధికారులు


బ్యాంకర్లతో సమావేశంలో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్

తదితరులు సంయుక్తంగా పూర్తీ స్థాయిలో వివరాలు సేకరించి ఎంత మందికి గృహాలు మంజూరు చేశారు, ఎంతమంది రుణాలు తీసుకున్నారు, తీసుకున్నవారు ఎంత మంది సకాలములో రుణాలు చెల్లిస్తున్నారనే వివరాలు సేకరించాలన్నారు. మొత్తం 22 అంశాలపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమములో డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటి మరియు డిస్ట్రిక్ట్ లెవల్ రివ్యూ కమిటీ మీటింగ్ కన్వీనర్ మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ అధికారి టి.మాధురి, యల్.డియం. రామ్ ప్రసాద్, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ అధికారి బాలూ నాయక్, పరిశ్రమల శాఖ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సి.హెచ్ రమణా రెడ్డి, పశు సంవర్ధక శాఖాధికారి కాంతారావు, ఆరి.బి.ఐ ప్రతినిధి సునీల్, నాబార్డ్ అధికారి శరత్ తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూరవిద్య కేంద్రం డిగ్రీ, పీజీ పరీక్ష ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఫిబ్రవరి/ మార్చి నెలలలో నిర్వహించిన అండర్ గ్రాడ్యుయేషన్ (యూజీ) పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీజీ) కోర్సుల ఫలితాలను మంగళవారం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి. రాజశేఖర్ విడుదల చేశారు. అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులలో ఇయర్ ఎండ్ సప్లమెంటరీ లో బిఏ, బీకాం (జనరల్) (కంప్యూటర్ అప్లికేషన్), బిఎస్సి, బిహెచ్‌ఎం, బి బీఏ, బిబిఎం, బిఎస్సి (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) బీఎస్సీ (ఫ్యాషన్ టెక్నాలజీ) కోర్సుల ఫలితాలను విడుదల చేశారు. ఈ కోర్సులకు సంబంధించి రీవాల్యుయేషన్ కు దరఖాస్తు చేసుకునేవారు జులై 4వ తేదీలోగా ఒక్కో పేపర్ కు రూ.770 చెల్లించి 9వ తేదీలోగా దూర విద్యా కేంద్రం పరీక్షల కోఆర్డినేటర్‌కు దరఖాస్తులు అందేలా పంపాలని డిస్టెన్స్ ఎడ్యుకేషన్ పరీక్షల డిప్యూటీ రిజిస్ట్రార్ సయ్యద్ జైను లాబ్దిన్ తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులకు సెమిస్టర్ విధానంలో జరిగిన ఈ పరీక్షలకు ఎంకామ్, ఎం హెచ్ ఆర్ ఎం, ఎంఎల్ఐ ఎస్ సి, సోషల్ వర్క్, బిఎల్ఐఎస్సీ , ఎంఏ ఇంగ్లీష్ , ఎకనామిక్స్, హిందీ, హిస్టరీ, పొలిటికల్ సైన్స్ , సాంస్క్రిట్, సోషియాలజీ, తెలుగు, జర్నలిజం కోర్సుల ఒకటి, రెండు, మూడు, నాలుగు సెమిస్టర్ల ఫలితాలు ఉన్నాయి. ఈ కోర్సులకు రీవాల్యుయేషన్ దరఖాస్తు చేసుకోవాలంటే జూలై 4వ తేదీలోగా ఒక్కో పేపర్ కు రూ.960 చెల్లించి జూలై 9వ తేదీలోగా దరఖాస్తులు అందేలా పంపాలి. బి ఎల్ ఐ ఎస్ సి కోర్సు కు మాత్రం రూ.770 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది ఫలితాలను దూరవిద్య కేంద్రం వెబ్సైట్ www.anucde.info లో పొందుపరిచినట్లు పరీక్షల కో ఆర్డినేటర్ డాక్టర్ కె. సోమశేఖర్ తెలిపారు. ఫలితాల విడుదల సందర్భంగా రెక్టార్ ప్రొఫెసర్ పి .వరప్రసాద్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ బి. నాగరాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

విద్యాశాఖ అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే గల్లా మాధవి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి



గుంటూరు పశ్చిమ నియోజకవర్గ విద్యాశాఖ అధికారులతో నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖాధికారులతో గళ్ళా మాధవి సమావేశం ఏర్పాటు చేసి నియోజక వర్గంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి పై ఆధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేరే విధముగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్పొరేట్ విద్యాలయాలతో సమానంగా విద్యార్థులకు యూనిఫామ్, బ్యాగ్, పుస్తకాల కిట్లు అందజే స్తున్నదని విధ్యార్థుల తల్లితండ్రులకు వివరించాలన్నారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు.

సర్టిఫికెట్ కోర్సుల్లో ఆర్‌విఆర్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు


ఐఐటి మద్రాసు వారు అందచేసిన ఏప సర్టిఫికెట్లను చూపిస్తున్న కళాశాల సెక్రెటరీ తదితరులు

ఎన్‌పిటిఇఎల్, ఐఐటి మద్రాసు వారు నిర్వహించిన ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులలో తమ కళాశాల విద్యార్థులు కనబరిచిన ప్రతి భకు జాతీయస్థాయిలో 11వ సారి ఏ.ఏ రేటింగ్ సాధించటం తమ కళాశాలకు ఎంతో గర్వకారణం అని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. జనవరి-ఏప్రిల్ 2024 మాసాల్లో ఐఐటి-మద్రాస్ వారు నిర్వహించిన ఎన్‌పిటిఈఎల్ పరీక్షల్లో ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రతిభ చూపారు. దీనికి సంబంధించిన సర్టిఫికెట్లను ఇటీవల ఐఐటి-మద్రాస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు అందుకున్నారు. మంగళవారం కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, కళాశాల పాలక మండలి సభ్యులు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భంగా సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఉన్న 6,335 చాప్టర్స్‌లో తమ కళాశాల లోకల్ చాప్టర్ జాతీయ స్థాయిలో అత్యుత్తమ స్థానంలో నిలవటం ఆనందదాయకమని, ఏఏ రేటింగ్‌తో పాటు తమ కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో డొమైన్ స్కాలర్‌షిప్ సర్టిఫికెట్లు పొందినందుకు కళాశాల గుర్తింపు పత్రం లభించిందని, తమ కళాశాలకు 2017 నుండి ఎన్‌పిటిఈఎల్ నిర్వహించే సెమిస్టర్ పరీక్షల్లో విద్యార్థులు కనబరిచిన ప్రతిభకు మూడుసార్లు ఏఏఏ రేటింగ్, 11 సార్లు ఏఏ రేటింగ్ సాధించటం గర్వకారణం అన్నారు. ఐఐటి-మద్రాస్ వారు నిర్వహించే ఎన్‌పిటిఈఎల్ ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సుల ద్వారా విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో ఆవిష్కరణలు జరిగే సాంకేతిక విజ్ఞానంలో తమ నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని, విద్యార్థులకు మంచి ప్యాకేజితో కూడిన ఉద్యోగ అవకాశాలకు, ఉజ్వల భవిష్యత్‌కు ఎన్‌పిటిఈఎల్ కోర్సులు దోహదపడతాయని కళాశాల ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాల నుండి వివిధ కోర్సులకు 2820 మంది రిజిస్టర్ కాగా అందులో 26 మంది గోల్డ్ సర్టిఫికెట్‌ను, 1096 మంది విద్యార్థులు ఎలైట్ సర్టిఫికెట్‌ను, 428 మంది సిల్వర్ సర్టిఫికెట్, 57 మంది టాపర్ సర్టిఫికెట్లను పొందారని తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శిక్షణాశిబిరాలు నైపుణ్యాన్ని వెలికి తీస్తాయి

నెక్స్ట్‌జన్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ శ్రీకాంత్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

క్రీడా శిక్షణ శిబిరాల వలన క్రీడాకారుల దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయటానికి దోహదపడతాయని నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ కె శ్రీకాంత్ అన్నారు. గత 40 రోజులుగా అతనికి అసోసియేషన్ గుంటూరు జిల్లా సహకారంతో తమ స్కూల్ ఆవరణలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని నిర్వహించామని ఈ శిబిరంలో దాదాపు 30 మంది అథ్లెటిక్ క్రీడాకారులు కోచ్ జిజే కిషోర్ వద్ద శిక్షణ పొందార ని తెలిపారు. ఇలాంటి శిబిరాలు నిర్వహణ వలన క్రీడాకారులు క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని అలవర్చుకుంటారని తెలిపారు. నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో క్రీడలను బాగా ప్రోత్సహి స్తున్నారని గుంటూరు జిల్లా కార్యదర్శి జీవీఎస్ ప్రసాద్ అన్నారు. అతిథులు గమ్మిడి సాంబశివరావు , జిల్లా అథ్లెటిక్ సంఘం కార్యదర్శి జివిఎస్ ప్రసాద్ క్యాంపులో పాల్గొన్న క్రీడాకారులకు మెడల్స్ సర్టిఫికెట్లను అందజేశారు.



లోక్‌అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం

ఎస్‌పి తుషార్ దూడి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఈ నెల అనగా జూన్ 29 వ తేదిన గుంటూరు జిల్లా అంతటా అన్ని కోర్టు లలో జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ జరుగుతుందని కక్షిదారులు త్వరత గతన కేసులు పరిష్కారం కొరకు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్‌పి తుషార్ దూడి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అంతటా ఉన్న కోర్టు లలో ఈ నెల అనగా జూన్ 29 వ తేది జరగబోవు జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం గురించి కక్షిదారులు అవగాహన కల్పిస్తూ ఇరు పక్షాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వీలు అయినంత వరకు ఎక్కువగా కేసు లను పరిష్కారం అయ్యేలా చేయాలని ఆయన అధికారులకు సూచించారు. డిస్పోజల్ చేయాలని చెప్పి జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ చేయదగిన క్రిమినల్, సివిల్, రోడ్డు ప్రమాదాలు మరియు కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసులలో ఇరుపక్షాల సమ్మతితో వారి వారి కేసులను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

ఐటిఐ కాలేజీలో రేపు క్యాంపస్ డ్రైవ్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులందరి కోసం స్థానిక కలెక్టర్ ఆఫీసు ఎదుట ఉన్న ప్రభుత్వ ఐటిఐ కాలేజిలో ఈనెల 27న ఉదయం 10 గంటలకు క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు డిఎల్‌టిసి, ఐటిఐ గుంటూరు సహాయ సంచాలకులు సాయివరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో వివిధ సంస్థలు, పారిశ్రామిక సంస్థల యాజమాన్యాలు పాల్గొని, వారి సంస్థలకు కావాల్సిన ఐటిఐ విద్యార్థులను ఎంపిక చేసుకుంటారన్నారు. కావున జిల్లాలోని ఐటిఐ విద్యార్థులు క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో పాల్గొనాలని సూచించారు. ఇతర వివరాలకు 7386885639, 83339 73929, 89196 65437 నంబర్లలో సంప్రదించాలన్నారు.





క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎం రాధాకృష్ణ మూర్తి , వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ముఖ్య అతిథి

గ్లోబల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

గ్లోబల్ ఫోర్స్ ఫౌండేషన్, లోటస్ ఆద్య సంయుక్తంగా స్థానిక కృష్ణ నగర్ లోని లోటస్ ఆధ్యా స్కూల్ ఆవరణంలో జరిగిన వాలీబాల్, అథ్లటిక్ పోటీలను బాలానంద కేంద్రం అధ్యక్షులు డాక్టర్ ఎం రాధాకృష్ణమూర్తి, కార్యదర్శి గురు దత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ ఏం రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ చిన్నప్పటినుండి ఆడటం అలవర్చుకోవాలని కోరారు. ఆడటం వలన విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తారని తెలిపారు. క్రీడలను ప్రోత్సహి స్తున్నందుకు గ్లోబల్ స్పోర్ట్స్ కార్యదర్శి శివప్రసాద్‌ను ఈ సందర్భంగా అభినందించారు. బాలనంద కేంద్రం కార్యదర్శి గురుదత్ మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహిస్తున్నందుకు కరస్పాండెంట్ వెంకటేశ్వరరావు, డైరెక్టర్ ఉమాదేవిని అభినందించారు. గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ కార్యదర్శి శివప్రసాద్ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా ప్రతి నెల ఏదో ఒక క్రీడలో పోటీల నిర్వహిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈనెల వాలీబాల్ అథ్లటిక్ పోటీలు నిర్వహించామని తెలిపారు. పోటీల నిర్వహణకు లోటస్ ఆధ్యా స్కూల్ వారు ప్రోత్సాహం అందించినందుకు కతజ్ఞతలు తెలియజేశారు. డాక్టర్ డాక్టర్ ఎం రాధాకృష్ణమూర్తి పోటీలను లంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో స్కూల్ పి ఈ టి లు చక్రి, కె రవి, కే అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.